

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను






సంపుటి 10 | సంచిక 149 | కర్నూలు | బుధవారం జూన్ 25, 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

**దీనిపై దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి**
**తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం**
**తెలంగాణ అనేక ప్రాజెక్టులు కడుతున్న అడ్డుకోవడం లేదు**
**కేబినేట్‌లో సీఎం చంద్రబాబు వెల్లడి**

అమరావతి,జూన్24(శ్రీచక్ర) పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణ వాళు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేందప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో



జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశర చేశారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది.' అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశిరచారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు.


# రాజధాని అమరావతిలో మరో 44వేల ఎకరాల సేకరణ

**గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. విద్యా సంస్థలు.. ఆస్పత్రుల నిర్మాణం**
**భూమి ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజీ ఇచ్చేలా చర్యలు**
**జీఏడీ టవర్.. హెచ్‌వోడీ టవర్.. నిర్మాణాలు**
**ఎన్సీసీ షాపూర్‌జీ పల్లంజీకి, ఎల్ అండ్ టీకి టెండర్ ఆర్డర్**
**అమరావతిలో స్టార్ హోటల్ నిర్మాణానికి ఆమోదం**
**స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు**
**పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు**
**కేబినేట్‌లో పలు నిర్ణయాలు..వెల్లడించిన మంత్రి పార్థసారధి**



అమరావతి,జూన్24(శ్రీచక్ర) : రాజధాని రెండో విడత భూసేకరణను కేబినేట్ ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.. కీలక నిర్ణయాలకు ఆమోముద్ర వేశారు.. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత.. మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.. ఈ ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు జరిగాయి.. కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నాం.. ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ప్రకారం మరో విడత భూ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. విద్యా సంస్థలు.. ఆస్పత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం.. ల్యాండ్ పూలింగ్ జరుగుతుందన్నారు.. 2015లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగింది.. అసైన్‌మెంట్, భూముల విషయంలో స్థానిక అధికారులతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం.. ఆధార్, పాస్‌పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుంది.. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నాం అన్నారు.. అమరావతిలో జీఏడీ టవర్.. హెచ్‌వోడీ టవర్.. ఎన్సీసీ షాపూర్‌జీ పల్లంజీకి, ఎల్ అండ్ టీకి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు..ఇక, మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. భవన నిర్మాణంలో ఉన్న సమస్యలకు పరిష్కారం కోసం మున్సిపల్ నిబంధనల సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గండికోట ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. కరోన వల్ల నిర్మాణ సంస్థల పనులు నిలిచి పోయాయి.. కరోన వల్ల వ్యాపారం దెబ్బ తిన్న కాంట్రాక్టర్లకు పనులకు సంబంధించిన టెండర్లలో ప్రాధాన్యత ఇచ్చేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను సూచించారని తెలిపారు. . ఇక, బనకచర్ల ప్రాజెక్ట్ కు సంబంధించి చర్చ జరిగింది. రెండు రాష్ట్రాలకు నష్టం జరగకుండా వృథాగా పోయే నీటిని రెండు రాష్ట్రాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని సీఎం ఆలోచన. ఎవరికి నష్టం చెయ్యాలని. హక్కులు తీసుకోవాలని ఆలోచన లేదని స్పష్టం చేశారు.. అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు సీఎం సూచన చేశారు.. విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక శాఖకు బాధ్యతలు అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో స్టార్ హోటల్ నిర్మాణానికి ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు (మిగతా 8 లో )

# జగన్‌ను డిస్‌క్వాలిఫై చేయాల్సిందే: ఎమ్మెల్యే గంటా




విశాఖపట్నం, జూన్ 24(శ్రీచక్ర) : మాజీ సీఎం జగన్ రాజకీయాల్లో ఉండడానికి అనర్హుడని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఈరోజు (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. జగన్ ఎప్పుడూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంటారని మండిపడ్డారు. ఇంటర్నేషనల్ యోగా డే సందర్భంగా ప్రభుత్వం నిర్వహించిన యోగాంధ్ర సూపర్ సక్సెస్ అవడాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నాడని మండిపడ్డారు. ఈ అంశాన్ని డైవర్షన్ చేసేందుకు పరామర్శల పేరుతో నాటకాలాడారని విమర్శించారు. పరామర్శల పేరుతో బల ప్రదర్శన చేశాడని ఫైర్ అయ్యారు. చనిపోయిన సింగయ్య మా పార్టీ వ్యక్తి, మీకేంటి బాధ అని జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మానవత్వం ఉంటే ఇప్పటికైనా సింగయ్య ఇంటికి వెళ్లి మాట్లాడి క్షమాపణ చెప్పి ఉండేవారన్నారు. ఆస్తి కోసం చెల్లిని, తల్లిని ఎలా ఇబ్బంది పెట్టారో ప్రతి ఒక్కరూ చూశారని గంటా గుర్తు చేశారు.నేను ఎప్పుడైనా ఇబ్బంది పెట్టానా అంటూ ఇప్పుడు అమాయకంగా మాట్లాడుతున్న జగన్.. నాడు చంద్రబాబుని, పవన్ కళ్యాణ్‌ను ఎలా అడ్డుకున్నారో అందరికీ గుర్తుందన్నారు

# దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

**విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే**
**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ**

పుణె,జూన్24((శ్రీచక్ర) : అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమె రికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమా నయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచా రాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీ యండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడింగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పాం^. అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడింది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను



విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం.

# జగన్ కారణంగానే సింగయ్య మృతి

**వీడియో నిజాలను తప్పుపట్టడం దారుణం**
**కాంగ్రెస్ బలోపేతం అందరికీ అవసరం**
**జిల్లా పర్యటనలో పిసిసి చీఫ్ షర్మిల**

నెల్లూరు,జూన్24(శ్రీచక్ర) : మాజీ సీఎం జగన్ పర్యటనలో సింగయ్య మృతి చెందడం దారుణమని, దీనికి జగన్ బాధయత వహించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.. జగన్ సైడ్ బోర్డు మీద నిలబడి ప్రయాణం చేయడమే తప్పని... జగన్ షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే సంఘటన జరిగిందన్నారు. ఫేక్ వీడియో అనడం దురదృష్టకరమన్నారు. జిల్లాలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆకుతోట గిరిజనకాలనీ నుంచి ఇందిరా భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు షర్మిల. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం అందరికీ అవసరమన్నారు. జగన్ ప్రతీ విషయంలోనూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జనంలోకి వచ్చిన పరిస్థితి లేదని... ఇప్పుడేమో జనసమీకరణతో బలప్రదర్శన చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. 'జగన్‌కు నిబంధనలు, ఆంక్షలు ఉండవు. మూడు బండ్లు అంటే, ముప్పై బండ్లతో వెళతారు. జగన్ మోదీ దత్తపుత్రుడనా? కార్ల కింద మనుషులని నలుపుకుంటూ పోతూ, మానవత్వం గురించి మాట్లాడుతారా? జగన్‌కు అసెంబ్లీకి వెళ్లి సమాధానం చెప్పే దమ్ము లేదు. రుషికొండలని ఎందుకు గుండుగొరిగారు? మద్యపాన నిషేధం చేస్తామని ఎందుకు కుంభకోణానికి పాల్పడ్డారు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ను నిలబెట్టడానికి తన అవసరం ఉందని పంపించారని తెలిపారు. తనకు, జగన్‌కు ఉన్న విభేదాలు, రాష్ట్ర సమస్యలతో పోల్చితే చాలా చిన్నవన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే తమకు విభేదాలు వచ్చాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పోరాడగలదని స్పష్టం చేశారు. జగన్, వైఎస్ కుమారుడు అయినా మోదీకి దత్తపుత్రుడిగా ప్రతి బిల్లులోనూ బీజేపీకి మద్దతిచ్చారన్నారు. అదానీ, అంబానీలతో పాటు ఎవరికి ఏ మేలు




కావాలన్నా చేశారని.. మెడలు వంచుతానని చెప్పి.. తానే మెడలు వంచారంటూ వ్యాఖ్యలు చేశారు. మన రాష్ట్రానికి ఏ మేలూ చేయని పార్టీ బీజేపీ అని విమర్శించారు. పదిహేనేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ వెన్నుపోటు పొడుస్తుందన్నారు. ఇప్పుడు పోలవరానికి డబ్బులు ఇస్తామంటున్నారని... అయితే పార్లమెంటులో ఒక్క ఎంపీ కూడా పోలవరం ఎత్తు 45 ఉండాలని ప్రశ్నించే వారేలేరన్నారు. న్యూఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తామన్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతుకి రూ.20వేలు ఇస్తామని, ఇప్పటికీ ఇవ్వలేదని విమర్శించారు. 80 లక్షల మంది రైతులు ఉంటే, 45 లక్షలకు కుదించారన్నారు. ఇస్తామన్నారని అన్నారు. 'మిమ్మల్ని ప్రశ్నిస్తున్న మా నాలుకలు మందమా? ప్రజలని మోసం చేస్తున్న మీ నాలుకలు మందమా? వెంటనే అన్ని పథకాలు, హామీలని నెరవేర్చాలని' వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## ఏళ్లలో వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి

ప్రధాని నరేంద్ర మోదీ 26 మే 2014న ప్రమాణ స్వీకారం చే సినప్పుడు చాలామంది ఆయనను రాజకీయ 'విఘాతకారి'గా చూశారు. పదకొండు సంవత్సరాల తరువాత ఆయన కొత్త భారతీయ ఏకాభిప్రాయానికి రూపశిల్పిగా నిలిచారంటే నిజమైన ప్రగతిశీలవాదులు ఒప్పుకొని తీరవలసిందే. ఆయన చూపించిన ప్రజాపాలనలోని నిర్ణయాత్మకత, పేదలకు గౌరవం, క్షమాపణ లేని జాతీయ వి శ్వాసం వంటి వాటివల్ల ఒకప్పటి అసాధ్యా లు ఇప్పటికి సుసాధ్యమవుతున్నాయని చెప్పాలి. ఈ పదకొండు సంవత్సరాలు కే వలం ఎన్నికల విజయాల చరిత్ర మాత్రమే కాదు ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, దౌ త్యం వంటి విషయాల్లో వ్యవస్థాగత పరివర్తనను ఒక అరుదైన రికార్డుగా ఒప్పుకోక తప్పదు. ఈ మోదీ యుగాన్ని విభిన్నంగా చేసేది సాధించిన దానిద్వారా మాత్రమే కాదు, అధిగమించిన సవాళ్ల స్వభావం ద్వారా కూడా విశ్లేషించవలసి ఉంటుంది. భారతదేశానికి వారసత్వంగా వచ్చిన ఆర్థిక గందరగోళం, లోతైన సంస్థాగత అపనమ్మకం, అంతర్గత తిరుగుబాట్లు, శత్రు సరిహద్దులు, ప్రపంచ మహమ్మారి, దేశంలోని వెలుపల శక్తివంతమైన వర్గాల నుంచి నిరంతర సైద్ధాంతిక ప్రతిఘటనల ను ఎదుర్కొంది. అయినప్పటికీ ప్రతి మలుపులోనూ, ఈ ప్రభుత్వం ఎగవేతతో కాదు స్పష్టత, దృఢ నిశ్చయంతో స్పందించింది. 2013లో భారతదేశం 'ఫ్రాజిల్ ఫై వ్' (టర్కీ, బ్రెజిల్, ఇండియా, దక్షిణాఫ్రికా, ఇండోనేషియా) ఆర్థిక వ్యవస్థలలో ఒకటి గా ముద్ర సంపాదించుకున్నది. అప్పట్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండింది. పెట్టుబడి సెంటిమెంట్ తక్కువగా ఉండేది. ఒక రకంగా చెప్పాలంటే, నిర్ణయం తీసుకోవ డం దాదాపు స్తంభించి పోయిన పరిస్థితి అది. కానీ, నేడు భారతదేశం అత్యంత వే గంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అంతర్జాతీయ స్థాయికి ఎదిగిం ది. ప్రపంచ మందగమనాల మధ్య కూడా స్థిరమైన 7%+ వృద్ధిరేటును నమోదు చేస్తున్నది. మన దేశం ఇప్పుడు ప్రపంచంలో ఐద వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. 2027 నాటికి జపాన్, జర్మనీలనూ మరింతగా అధిగమించడానికీ సిద్ధంగా ఉంది. 2014 నుం చి జీడీపీ రెట్టింపు కంటే ఎక్కువైంది. విదేశీ నిల్వలు 650 బిలియన్ అమెరికన్ డాలర్ల ను దాటాయి. వ్యాపారం చేయడంలో సౌ లభ్యంలో భారతదేశం డజన్ల కొద్దీ ర్యాంకులకు ఎగబాకింది. తయారీ, మౌలిక సదు పాయాలలోకి భారీ మూలధనం ప్రవహించింది. 11ఒకప్పుడు చెదిరిపోయిన పెట్టు బడి ఇంజిన్ మళ్ళీ సజీవంగా ఉంది. ఎం దుకంటే, ప్రజలతోపాటు మార్కెట్‌లోనూ విశ్వాసం పునరుద్ధరణకు నోచుకుంది. ఈ వృద్ధి స్వయంచాలకంగా జరగలేదు. ఇది ఒక రకంగా కఠినమైన, తరచుగా రాజకీయంగా సాహసోపేత నిర్ణయాల ద్వారానే సాధ్యమైనట్టుగా చెప్పాలి. వాటిలో నోట్ల రద్దు, జీఎస్‌టీ, దివాలా, దివాలా స్మృతి (ఇన్సాల్వెన్సీ, బాంక్రప్ట్సీ కోడ్) బ్యాంకింగ్ రంగాన్ని శుభ్ర పరచడం వంటివి ప్రధా నం. వీటి తర్వాత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే దేశం ముందడుగు వేసింది. ఉత్పత్తి లింక్డ్ ఇన్సెంటివ్ (పీఎల్ఐ) పథకాలు, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండి యా –వంటివి నిర్మాణరంగాన్ని గణనీయ స్థాయిలో వృద్ధిలోకి తీసుకువచ్చాయి. భారతదేశం ఇప్పుడు తన సొంత స్మార్ట్‌ఫోన్‌లను ఉత్పత్తి చేస్తోంది. రక్షణ పరికరా లను ఎగుమతి చేస్తోంది. సెమీకండక్టర్ ప్లాంట్లను ఆకర్షిస్తోంది. యూపీఐ ద్వారా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచంలోనే ఉన్నత స్థితికి చేరుకుంది. ఇది ఇకపై వినియోగ ఆర్థిక వ్యవస్థ మాత్రమే కాదు, బిల్డ ర్ల ఆర్థిక వ్యవస్థగానూ మారుతున్నది. మో దీ పాలనా నమూనా పాత టాప్–డౌన్ పో షక వ్యవస్థను తిరస్కరించింది. బదులుగా, ఇది సంతృప్త డెలివరీ విషయంలో పందెం కాసిందనే చెప్పాలి. ఫలితాలు భారత చరిత్రలో అపూర్వమైనవిగా విశ్లేషకుల ప్రశం సలు పొందాయి. జల్ జీవన్ మిషన్ కింద రూ.12 కోట్ల కు పైగా కుళాయి కనెక్షన్లు దేశప్రజలకు అందాయి. స్వచ్ఛ భారత్ కింద రూ.11 కో ట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మితమైనాయి. ఉజ్వల కింద రూ.9 కోట్లకు పైగా గృహాల వారు ఉచిత ఎల్‌పీజీ కనెక్షన్లతో ప్రయోజనం పొందారు. పీఎం ఆవాస్ యోజన కింద రూ.3 కోట్లకు పైగా ఇళ్లు మంజూరైనాయి. ఆయుష్మాన్ భారత్ కింద రూ. యాభై కోట్ల మంది భారతీయులు లబ్ధి పొందారు. కొవిడ్ మహమ్మారి సమయంలోనూ 'పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న' యోజ న కింద 80 కోట్లమంది ఉచిత రేషన్ పొందారు. ఇవన్నీ డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా పంపిణీ అయ్యాయి. ఆధార్, మొబైల్ కనెక్టివిటీ వెన్నెముకగా ఆయా పథకాలలో అవాంఛనీయ మధ్యవర్తులకు అవకాశం లేకుండా పోయింది. సంక్షేమం అన్నది ఒక హక్కు ఆధారితంగా మారింది. అంత్యోదయ యోజన ప్రధాన భూమికగా– ఏ భారతీయుడు కూడా అభివృద్ధిలో వెనుకబడి ఉండకూడదన్నది ము ఖ్య లక్ష్యంగా నిలబడింది. పేదరికం, నిర్ల క్ష్యం సాధారణీకృతమైన భారతదేశంలో నిజంగానే వీటన్నింటినీ ఒక నాగరిక దిద్దుబాటు చర్యలుగా అభివర్ణించవలసిందే. దశాబ్దాలుగా ఆర్టికల్ 370 రద్దును చా లా సున్నితమైందిగానే కాక చాలా ప్రమాదకరమైంది గానూ పలువురు భావించా రు. కానీ, 2019 ఆగస్టు 5న ఆ సమీకరణం శాశ్వతంగా మారిపోయింది.

## పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి.- జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం జూన్ 24 (శ్రీ చక్ర)ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయని అధికారులపై చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన 1100 కాల్ సెంటర్ కు అందిన అర్జీల నివేదికపై మంగళవారం కలెక్టరేట్ లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్ సర్వే, పంచాయితీ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, విద్యుత్, ఇరిగేషన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్సు, సివిల్ సప్లయ్ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన ఫిర్యాదులు పరిష్కారంపై సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో పనిచేయకుండా నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. పిజిఆర్ఎస్ లో ప్రజలు పెట్టిన దరఖాస్తులు ఎంతవరకు పరిష్కరించారు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఫిర్యాదుదారులను కలిసి సమస్యను అడిగి తెలుసుకుంటున్నారా లేదా అనే విషయంపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలన్నారు. ఒకవేళ సమస్య పరిష్కారం కానీ ఎడల కారణమును ఫిర్యాదుదారునికి వివరముగా తెలియజేయాలని అన్నారు. పిటీషన్లు పదేపదే రిపీట్ కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డిపిఓ ఎన్.రామనాథరెడ్డి, ఇన్చార్జి జిల్లా సర్వే అధికారి కె.శ్రీనివాస్, జిల్లా విద్యుత్ శాఖ అధికారి రఘునాథ బాబు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, డీఎస్ఓఎన్ సరోజ, జిల్లా ఆర్ అండ్ బి శాఖ అధికారి శ్రీనివాస్, దేవాదాయశాఖ, మున్సిపల్ ఇంజనీర్స్, టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఎమెర్జెన్సీ మీటింగ్...



కడప, జూన్ 24, ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తోంది కూటమి. కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు ఆ పార్టీ నేతలు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి సైతం కూటమిని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా జగన్మోహన్ రెడ్డి పల్నాడు పర్యటనలో సింగయ్య అనే వైసిపి కార్యకర్త మృతి రాజకీయ రంగు పులుముకుంది. జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీ కొట్టి సింగయ్య మృతి చెందాడని పోలీసులు నిర్ధారించారు. అందుకు సంబంధించి వీడియో ఒకటి బయటకు రావడంతో జగన్మోహన్ రెడ్డి పై కేసు నమోదు అయింది. ఆయనపై మోపిన సెక్షన్లు కూడా ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో జగన్మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. చాలా విషయాలపై చర్చించారు. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న నేతలతో చర్చలు జరిపారు. ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం జరపాలని నిర్ణయించారు. పల్నాడు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత విగ్రహ ఆవిష్కరణకు జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనల సందర్భంగా ఎదురైన పరిణామాల దృష్ట్యా కొన్ని ఆంక్షలు విధించారు ఏపీ పోలీసులు. కేవలం 11 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లాలని.. 100 మందితో విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవాలని సూచించారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం తాడేపల్లి నుంచి 50 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా జన సమీకరణ చేశారు. ఈ తరుణంలోనే సింగయ్య మృతి చెందడం సంచలనంగా మారింది. అందుకు సంబంధించి వీడియోలు సైతం బయటకు వచ్చాయి. అయితే ఆ వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సృష్టించినవని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. పోలీసులు మాత్రం కఠిన సెక్షన్లు నమోదు చేశారు. నాన్ బెయిలబుల్ కింద అరెస్టులు చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇది జీవిత ఖైదుకు సంబంధించిన సెక్షన్లు అని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యులు తాడేపల్లి కార్యాలయానికి హాజరుకావాలని సమాచారం ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కూటమి ప్రభుత్వం పాలు కదుపుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ కేసులో జగన్మోహన్ రెడ్డి అరెస్టు తప్పదని ప్రచారం సాగుతోంది. అందుకే జగన్ పునరాలోచనలో పడ్డారు. పార్టీ ముఖ్య నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. ఉద్దేశపూర్వకంగానే జగన్మోహన్ రెడ్డి చుట్టూ కుట్ర జరుగుతోందన్న అనుమానాలు ఉన్నాయి. జగన్ బయటకు వస్తుండడంతో జనాదరణ పెరిగిందని.. దానిని నియంత్రించేందుకే ఇలా చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. మరోవైపు జూలై 8న వైయస్సార్ జన్మదినం. ఆరోజు ఇడుపాలపాయలో నివాళులు అర్పించేందుకు జగన్ వెళ్ళనున్నారు. అదే రోజు నుంచి జిల్లాల పర్యటనకు శ్రీకారం చుడతారని తెలుస్తోంది. అందుకే పార్టీ ముఖ్యులతో ముందుగా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనకు ఏనాడో వెళ్లాల్సి ఉంది. సంక్రాంతి కంటే ముందే జిల్లాల పర్యటనకు సంబంధించి కీలక ప్రకటన చేశారు జగన్ మోహన్ రెడ్డి. కానీ జిల్లాల పర్యటనకు వెళ్లలేదు. ఆ విషయంలో కాలయాపన జరుగుతోంది. ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి బయటకు వస్తుంటే జనాల ఆదరణ కనిపిస్తోంది. ఇటువంటి సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడితే మంచి ప్రయోజనం ఉంటుందని ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. మరోవైపు జగన్మోహన్ రెడ్డిని నియంత్రించేందుకు అనేక రకాల కేసులను కూటమి తెరపైకి తెస్తోందన్న అనుమానాలు ఉన్నాయి. సరిగ్గా ఇదే సమయంలో ప్రజల మధ్యకు వెళితే వారి ఆదరణ తప్పకుండా లభిస్తుందని ఒక అంచనాకు వచ్చినట్లు సమాచారం. మొత్తానికైతే ఈనెల 25న జరగనున్న కీలక సమావేశంలో జగన్మోహన్ రెడ్డి చాలా అంశాలపై క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.

## అస్తవ్యస్థం.. కొత్తగూడెం ప్రగతి మైదాన్

**"సండే బ్రిక్స్ ఛాలెంజ్" తర్వాత శుభ్రం చేయడం మరిచిన మున్సిపల్ అధికారులు ఇబ్బందులు పడుతున్న క్రీడాకారులు**

కొత్తగూడెం అర్బన్, జూన్ 24 : నిర్వహణ లేమితో కొత్తగూడెం ప్రగతి మైదానం అస్తవ్యస్థంగా తయారైంది. ప్రగతి మైదానంలో గత ఆదివారం ఎంతో ఉత్సాహంగా "సండే (బ్రిక్స్ ఛాలెంజ్" లో భాగంగా బ్రిక్స్ తయారు చేసే కార్యక్రమాన్ని మున్సిపల్ శాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభ చాటారు. విజేతలకు కలెక్టర్ టీ షర్ట్ అందజేశారు. కార్యక్రమం విజయవంతం అయింది. సంబురాలు ముగిశాయి. కాగా మైదానం నిర్వహణను మాత్రం గాలికొదిలేశారు మున్సిపల్ అధికారులు. బ్రిక్స్ ఛాలెంజ్ పోటీకి అవసరమైన మట్టి, ఇసుక, సిమెంట్ తదితర సామగ్రి తీసుకువచ్చారు. పోటీ అనంతరం ఎవరికి వారే యమునా తీరే అన్నట్టు వెళ్లిపోయారు. దీంతో ప్రగతి మైదాన్‌లో మట్టి, ఇసుకతో నింపిన బస్తాలు, ఖాళీ బస్తాలు ఎక్కడివక్కడే ఉన్నాయి. మైదానంలో ఎటు చూసినా ఇసుక, మట్టి, ఖాళీ బస్తాలే దర్శనమిస్తున్నాయి. దీంతో వివిధ క్రీడలు ఆడేందుకు, ప్రాక్టీస్ చేసుకునేందుకు మైదానానికి వచ్చే క్రీడాకారులకు ఇబ్బందులు ఎదురౌతున్నాయి. సమన్వయంతో పనిచేసిన మున్సిపల్, పట్టణ పేదరిక నిర్మూలన, సెర్ప్, డీఆర్‌డీఏ విభాగాలు కార్యక్రమం తర్వాత మైదానంను శుభ్రం చేయాలనే ఆలోచన చేయకపోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు ఇసుక, మట్టి, ప్లాస్టిక్ సంచులు తొలగించి క్రీడాకారుల ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.



## సమ్మె నోటీసు ఇచ్చిన మున్సిపల్ యూనియన్ ప్రతినిధులు.

**కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.**

**జూలై 09న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.**

బద్వేలుకార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ –ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2025 జూలై 09వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనుటకై మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డికి బద్వేలు మున్సిపల్ వర్కర్స్‌ఏ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును మంగళవారం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం రాక పూర్వమే బ్రిటీష్ కాలం లోనే ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం–1926, వర్క్ మెన్ కంపెన్సేషన్ యాక్ట్–1923, వేతనాల చెల్లింపు చట్టం–1935 తో సహా కనీస వేతనాల చట్టం–1948, బోనస్, గ్రాట్యూటీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చివేసిందని, ఈ లేబర్ కోడ్స్ వలన సంఘము పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయని, ఉద్యోగ విధానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉ ద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చి వేస్తాయని, వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను కార్మికులు కోల్పోతారని, ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని, మన రాష్ట్రంలో ఆప్కాస్ సంస్థను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, మునిసిపల్ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ ,ఎన్.ఎం.ఆర్, డైలీ వేజ్, కోవిడ్, క్లాప్ డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ:–01–03–2024 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని, వయో పరిమితిని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 62 సంవత్సరాల కు పెంచాలని, గత రాష్ట్రవ్యాప్త 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా పెంపు, దహన సంస్కారాలకు 15 వేల నుండి 20వేలకు పెంపు, సంక్షేమ పథకాల అమలు, మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ కు కనీస వేతనాల అమలు, పర్మినెంట్ ఉద్యోగులకు డిఏ, సరెండర్ లీవ్ ల బకాయిల చెల్లింపు, సిక్కు డెత్ మరియు రిటైర్మెంట్ పోస్టుల భర్తీలో కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మరియు తదితర డిమాండ్ల పరిష్కారానికై 2025 జూలై 09వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ఇప్పటికైనా కేంద్ర –రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘ నాయకుల్ని చర్చలకి ఆహ్వానించి సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సమ్మె మూలంగా ప్రజానీకానికి ఎదురయ్యే ఇబ్బందులకు అసౌకర్యానికి కేంద్ర –రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉ పాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరి పాలయ్య కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు, ఇండ్ల చంద్రశేఖర్, కార్మికులు చంద్ర, రామయ్య, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## మరో కొత్తరెండు మున్సిపాల్టీలు

హైదరాబాద్, జూన్ 24, (న్యూస్ పల్స్)ష్ట్రంలో కొత్తగా రెండు మున్సిపాలిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సంగారెడ్డి జిల్లాలోని ఇంద్రేశం, జిన్నారం గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిన్నారం, ఇంద్రేశం ప్రాంతాలను మున్సిపాలిటీలుగా అప్‌గ్రేడ్ చేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉ ంది. ఈ ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు, జనాభా పెరుగుదల, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాల నేపథ్యంలో ఈ డిమాండ్ తెరపైకి వచ్చిందిఈ రెండు గ్రామాలు పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. పటాన్ చెరు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం. ఇక్కడ అనేక పరిశ్రమలు ఉండటం వల్ల జనాభా పెరుగుదల అధికంగా ఉంది. దీంతో ప్రాథమిక సదుపాయాలు, పట్టణీకరణ అవసరాలు పెరిగాయి. ఈ ప్రాంతాలు హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉండటం, ఇక్కడ పెద్ద ఎత్తున పారిశ్రామిక కార్యకలాపాలు సాగడం, రియల్ ఎస్టేట్ రంగంలో గణనీయమైన వృద్ధి కనిపించడంతో, పట్టణ అవసరాలు గ్రామ పంచాయతీల పరిధిలో తీర్చడం కష్టతరంగా మారింది. రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులను మెరుగుపరచడానికి మున్సిపల్ హోదా అవశ్యకతను స్థానిక ప్రజలు, నాయకులు తెరపైకి తీసుకొచ్చారు. మున్సిపాలిటీలుగా మారితే నిధుల కేటాయింపులు పెరుగుతాయని.. తద్వారా అభివృద్ధి వేగవంతం అవుతుందని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో అమీన్‌పూర్, బొల్లారం, తెల్లాపూర్ వంటి సమీప గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారినందున జిన్నారం, ఇంద్రేశం కూడా మున్సిపాలిటీలుగా మారాలని డిమాండ్ బలంగా వినిపించింది. ఈ నేపథ్యంలోనే జిన్నారం, ఇంద్రేశం గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో పాటుగా ఇస్నాపూర్ మున్సిపాలిటీని కూడా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించారు.

## రామతారక మంత్రం సర్వజీవులకు సద్గతులను ప్రసాదిస్తుంది

### మిడుతూరులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

### తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి



మిడుతూరు, జూన్ 24(శ్రీచక్ర): రామతారక మంత్రం సర్వజీవులకు సకల పాపముల నుండి ఉపశమనంతో పాటు, ఉత్తమ గతులను ప్రాప్తింప చేస్తుందని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మిడుతూరులోని శ్రీకృష్ణ మందిరం నందు నాలుగు రోజుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వారు ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం డోన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ప్రముఖ ధార్మిక ప్రవచకులు డాక్టర్ తొగట సురేశ్ బాబు మాట్లాడుతూ శ్రీమద్రామాయణము లోని వివిధ పాత్రలు సమాజానికి ఎలా అన్వయం చేసుకోవాలో అందులోని ఆదర్శాలను, లోక నీతిని దృష్టాంతాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచారకులు చెంచు రామ్మోహన్ రావు, భజన మండలి అధ్యక్షులు బన్నూరు రామకృష్ణారెడ్డి, దాలు చిట్టిబాబు, భజన నారాయణ, కె. మదనమోహనాచారి, అర్చకులు అన్నమరాజు వెంకట్రామయ్య, మధు, సంపంగి వెంకటేశ్వర్లు, ఆర్.కిరణ్, జనార్దన్ యాదవ్, జె. వెంకటేశ్వర్లు, జయరాములు యాదవ్, శివ, నాగ సుబ్బడు, భజన మండలి సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మార్ దివ్యాంగ విద్యార్థులకు ఇంటర్మీడియట్ లో అడ్మిషన్స్ ఇవ్వాలి

### డిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బిసి.నాగరాజు డిమాండ్,



ఎమ్మిగనూరు, జూన్, 24( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" అధ్యక్షులు బి సి.నాగరాజు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ 10వ తరగతి పాస్ అయిన మానసిక (ఎమ్మార్) దివ్యాంగ విద్యార్థులకు ఎమ్మిగనూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈ సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో చేరుటకు ప్రిన్సిపాల్ ప్రసాద్ సార్ ని సంప్రదించగా నేను ఇలాంటి మానసిక పిల్లలకు నా కాలేజీ లో చేర్చుకోను అని అడ్మిషన్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే బాలికల జూనియర్ కళాశాలలో మానసిక (ఎమ్మార్) దివ్యాంగ విద్యార్థినులకు ఇంటర్మీడియట్ లో చేరుటకు ప్రిన్సిపాల్ మేడమ్ అడ్మిషన్స్ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అయితే ఇక్కడ ఈ విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉన్నారని వీరి ద్వారా ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కావని ఈ విద్యార్థులు అంత పూర్తి మానసిక రుగ్మతకు చెందినవిద్యార్థులుకాదనిపేర్కొన్నారు .2016-వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులకు సమాన విద్యా హక్కు చట్టాన్ని ఇక్కడున్న ప్రిన్సిపాల్ విస్మరించడమే గాక కావాలంటే మా పై ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేసుకోమని అంటున్నారని తెలిపారు.కావున ఇప్పటికైనా సంబంధిత ఇంటర్మీడియట్ బోర్డు పై స్థాయి ఉన్నతాధికారులు స్పందించి వెంటనే వీరికి ఇంటర్మీడియట్ లో చేరుటకు అడ్మిషన్స్ ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన వ్యక్తం చేస్తామని అలాగే 2016-వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం దివ్యాంగులకు సమాన విద్యా హక్కు చట్టం కింద కోర్టు ను కూడా ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ విద్యార్థులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో గృహ నిర్మాణాల లక్ష్యసాధనకు అధికారులు వేగవంతమైన చర్యలు తీసుకోవాలి.

### నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు. .. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి .

భీమవరం జూన్ 24 (శ్రీ చక్ర)మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి గృహ నిర్మాణ ప్రగతిపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మండలాలవారీగా సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలు సాధించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలలో అలసత్వం వహించే కాంట్రాక్టర్లను తొలగించి అవసరమైతే కొత్తవారిని నియమించుకొని పనులు వేగవంతం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారులను కలసివారికి అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పనులు వేగవంతం చేయాలన్నారు. మరో 15 రోజుల్లో లక్ష్యాన్ని పూర్తి చేసి నివేదికను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పీడీ జి.పిచ్చయ్య, జిల్లాలోని డి ఈ లు ఏఈలు పాల్గొన్నారు.



## అనాధ పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్ల ఏర్పాటు న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి





కర్నూల్ లీగల్, జూన్ 24 (శ్రీచక్ర): అనాధ పిల్లల కోసం ప్రత్యేక ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి, న్యాయమూర్తి బి.లీలా వెంకట శేషాద్రి తెలిపారు. మంగళవారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవాసదన్ లో ప్రభుత్వ శాఖలతో సాథి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దిక్కులేని అనాధ పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సాథి కమిటీ ద్వారా జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించి 125 మంది ఆధార్ కార్డ్స్ లేని పిల్లలను గుర్తించడం జరిగిందని జడ్జి తెలిపారు. వారందరికి ఈ నెల 26 నుండి లైన్ డిపార్ట్మెంట్ సహకారంతో ఆధార్ కార్డ్స్ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కమిటీ దిక్కులేని పిల్లలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను ఇప్పించడంతో పాటు వివిధ గవర్నమెంట్ పథకాలతో వారిని అనుసంధానం చేసి వారికి విద్య మరియు గవర్నమెంట్ పథకాలన్నీ వర్తింప చేసేలా కృషి చేస్తాయని తెలిపారు. ఎవరికైనా అనాధ పిల్లలు కనిపించిన 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ కర్నూలు, నంద్యాల పిడిలు నిర్మల, లీలావతి, నంద్యాల అడిషనల్ డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శారద బాయి, కర్నూలు తహసీల్దార్ ఇంద్రాణి, ప్యానల్ లాయర్ వెంకటేశ్వర్లు మరియు ప్యారా లీగల్ వాలెంటీర్స్ రాయపాటి శ్రీనివాసులు, సుధారాణి, హేమంత్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ మఠం హుండీ ఆదాయం రూ. 5.28 కోట్లు



మంత్రాలయం, జూన్ 24(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం మే,జూన్ నెలలో (మొత్తం 35 రోజుల) హుండీ ఆదాయం రూ. 5,28,39,538 లు సమకూరినట్లు మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో హుండీ ఆదాయం లెక్కింపు ప్రక్రియ కొనసాగింది. హుండీ లెక్కింపులో 43 గ్రాముల బంగారం, 1కేజీ 837 గ్రాముల వెండిని భక్తులు హుండీలో కానుకులుగా సమర్పించుకున్నారని ఆయన పేర్కొన్నారు.

## ఏపీకే ఫైల్స్ లింకులను ఎవరూ కూడా క్లిక్ చేయకూడదు. డౌన్ లోడ్ చేయకూడదు

### ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేసినట్లయితే వెంటనే మీ వాట్సప్ కూడా సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేస్తారు జాగ్రత్త జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



కర్నూలు, జూన్ 24(శ్రీచక్ర): ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగించేందుకు కొత్త పద్ధతులను అనుసరిస్తున్నారని , గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింక్‌లు, డాక్యుమెంట్లు, ఏపీకే ఫైల్‌లు ఓపెన్ చేయవద్దని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తెలిపారు. ఏపీకే ఫైల్స్ (ఆండ్రాయిడ్ అప్లికేషన్ పాకేజ్ ఫైల్స్ ) ద్వారా ప్రజల ఫోన్‌లను హ్యాక్ చేసి, వారి వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ డేటా, ఫోటోలు మరియు డాక్యుమెంట్లను దొంగలిస్తూ, ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారన్నారు. మోసం చేయు విధానం (మోడస్ ఓపెరండి ), నిందితులు వాట్సాప్ , టెలిగ్రామ్ , ఫేసుబుక్ మెసెంజర్ , ఇంస్టాగ్రామ్ లేదా సీఎంఎస్ ల ద్వారా ఒక లింక్ పంపుతారు. డెలివరీ బాయ్", "రీఫండ్ లింక్", "డిజిటల్ కె వై సి , ఎస్బీఐ రివార్డ్స్ అప్డేట్, "ఫ్రీ గిఫ్ట్", "అర్జెంట్ డాక్యుమెంట్, ఈ చలాన్ , పీఎం కిసాన్ వంటి పేర్లు గల లింక్‌తో వినియోగదారులను ఆకర్షిస్తారు. ఆ లింక్ ద్వారా ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది. వినియోగదారుడు దాన్ని యాప్ అనుకుని ఇన్‌స్టాల్ చేస్తాడు. ఆ యాప్ పర్మిషన్(అనుమతులు) అడుగుతుంది ? సీఎంఎస్ , కాంటాక్ట్స్ , కాల్ లాగ్స్ , స్టోరేజ్ , నోటిఫికేషన్స్ , యాక్సెసిబిలిటీ మొదలైనవి.ఈ అనుమతులతో నేరగాళ్లు మీ ఫోన్‌ను పూర్తిగా నియంత్రించగలుగుతారు. ఫోన్‌లోని ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డ్ సమాచారం నేరుగా నిందితులకు అందుతుంది. కొన్నిసార్లు యుపిఐ యాప్‌లను కూడా నేరుగా యాక్సెస్ చేసి ఖాతాల్లోని డబ్బును దొంగిలిస్తారు. అదనంగా, కొన్ని సందర్భాల్లో ఫోన్ కెమెరా, మైక్ యాక్సెస్ చేసి వ్యక్తిగత వీడియోలు, ఆడియోలు సేకరించి బ్లాక్‌మెయిల్‌కు కూడా ప్రయత్నిస్తున్నారు.అమాయకులే లక్ష్యం. అంగవైకల్యం ఉన్నవారు, వృద్ధులు,ఆన్‌లైన్ షాపింగ్ చేసే వినియోగదారులు,రైతులు నిరుద్యోగులు, విద్యార్థులు జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు సూచనలు చేశారు. జాగ్రత్తలు పాటించండి. ప్లే స్టోర్ తప్ప మరో వేదికల నుంచి ఏ యాప్ ను డౌన్లోడ్ చేయకండి. గుర్తు తెలియని వ్యక్తులు పంపిన లింక్‌లు, డాక్యుమెంట్లు, ఓఖఐ ఫైల్‌లు ఓపెన్ చేయవద్దు. ఫోన్‌లోని ప్రతి యాప్‌కు ఇచ్చే పర్మిషన్స్ ను అప్రమత్తంగా పరిశీలించండి.బ్యాంక్ అకౌంట్, యూపీఐ , కార్డు వివరాలను ఎవరితోనూ పంచుకోకండి. మీరు ఫోన్‌లో అనుమానాస్పద యాప్ ఇన్‌స్టాల్ చేసినట్లయితే వెంటనే ఆ యాప్‌ను అన్‌ఇన్‌స్టాల్ చేయండి.మొబైల్‌ను ఖీవబవబి చేసి, ట్రస్ట్ చేసిన యాప్‌లను మాత్రమే తిరిగి ఇన్‌స్టాల్ చేయండి. ఫోన్‌లో భద్రతా యాప్ (అంటి -వైరస్ /అంటి -మాల్వేర్ ) ఉపయోగించండి. బ్యాంకింగ్ అప్లికేషన్లలో బయో -మెట్రిక్ /2-ఫాక్టర్ అథెంటికేషన్ వాడండి.మోసానికి గురైనవారు చేయవలసిన చర్యలుతక్షణం 1930 నంబర్‌కు కాల్ చేయండి (నేషనల్ సైబర్ హెల్ప్లైన్ ), డబల్యూ డబల్యూ డబల్యూ .సైబర్క్రైం .గో .ఇన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయండి. మీ దగ్గరలో గల పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయండి. ప్రజలందరూ సైబర్ నేరాల పై అవగాహనతో ఉండాలి. నేటి మోసాలు ఆధునిక పద్ధతుల్లో జరుగుతున్నాయి. వాటిని గుర్తించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలి. ఎవరూ మోసపోకండి ? ఎప్పుడూ అప్రమత్తంగా ఉండండి. సైబర్ భద్రత జాగ్రత్తలు పాటించండి ? మోసాల నుంచి దూరంగా ఉండండి. ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేసినట్లయితే వెంటనే మీ వాట్యాప్ ను కూడా సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేస్తారు. మీరు ఏపీకే ఫైల్ లింకు ను క్లిక్ చేసిన వెంటనే ఆ లింకు మీరు ఉన్న అన్ని గ్రూప్స్ లలో కూడా ఫార్వర్డ్ అవుతుంది. ఏపీకే ఫైల్స్ లింకులను క్లిక్ చేయకూడదని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విజ్ఞప్తి చేశారు.

## మహిళల భద్రతకు "శక్తి" యాప్ ఓ రక్షణ కవచం

**మహిళల భద్రత కోసం శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111**

**అత్యవసర సమయాల్లో కాల్ చేసినా, మెసేజ్ చేసిన స్పందించేలా వాట్సాప్ నంబర్**

**జిల్లా వ్యాప్తంగా విద్యార్దులకు, ప్రజలకు శక్తి యాప్, శక్తి వాట్సాప్ నెంబర్ గురించి విస్తృతంగా అవగాహన**





కర్నూలు, జూన్ 24(శ్రీచక్ర): జిల్లా వ్యాప్తంగా మహిళల భద్రతకు శక్తి యాప్, శక్తి టీం వాట్సాప్ ద్వారా శక్తి టీం బృందాలు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం కావడంతో శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాధాన్యత శక్తి యాప్ ద్వారా అందించే సేవలను విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్నారు. మహిళల భద్రతకు శక్తి యాప్ ఓ రక్షణ కవచం అని తెలియజేశారు. జిల్లాలోని పలు పాఠశాలలు ,జూనియర్ కళాశాలల్లో, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్ లు, అంగన్వాడీ కేంద్రాలు ఇతర రద్దీ ప్రదేశాలలో, శక్తి టీమ్ సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవడం వల్ల విద్యార్థులకు రక్షణ , భద్రత ఉంటుందని ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను ఫోన్లో నిక్షిప్తం చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని శక్తి బృందాలు తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112 మరియు ూూూ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో అత్యవసర సాయం అందించేందుకు శక్తి యాప్ ఒక ఆయుధంగా పనిచేస్తుందన్నారు. కావున ప్రతి ఒక్క మహిళ, విద్యార్థులు మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు."శక్తి" వాట్సప్ నెంబర్... 7993485111.మహిళలు అత్యవసర సమయాల్లో నేరుగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పోలీసు సేవలను మహిళలకు మరింత చేరువ చేసేందుకు "శక్తి" వాట్సప్ నెంబర్ శక్తి వాట్సాప్ నెంబర్ 7993485111 ను మహిళలు, చిన్నారుల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ అందుబాటులోకి తేవడం జరిగిందని తెలియజేశారు. మహిళలు శక్తి వాట్సప్ నంబర్ కు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటాయని చెప్పారు. 24/7 శక్తి వాట్సాప్ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.డయల్ - 112, 181, 1098, 1930 నెంబర్ల యొక్క ఉపయోగాలు, సోషల్ మీడియా ప్రభావం, చదువుకు ఉన్న ప్రాముఖ్యత, ఈవ్ టీజింగ్, ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడటం వలన ఉపయోగాలు, బాల్యవివాహాలు, ప్రేమ పేరుతో జరుగుతున్న మోసాలు, వరకట్న వేధింపులు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పించారు.

## డిసిసిబి బ్యాంకు మంజూరు చేసే నగదు పరపతిని చేనేత సహకారమైన సభ్యులను చేసుకోవాలి.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం జూన్ 24 (శ్రీచక్ర )చేనేత సహకార సంఘములు తమ సభ్యులకు నిరంతరము పని ద్వారా ఉపాధి కల్పిచుటకు డిసిసిబి బ్యాంకు మంజుచేసే నగదు పరపతిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన కమిటీ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో 2025-26 సంవత్సరమునకు జిల్లాలోని చేనేత సహకార సంఘములకు నగదు పరపతి మంజూరుకు ప్రతిపాదనలపై చర్చించి డిసిసిబి బ్యాంకుకు సిఫార్సు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ 2025-26 సంవత్సరమునకు రూ.119.98 లక్షలను జిల్లా లోని 15 చేనేత సహకార సంఘములకు అందించేందుకు నగదు పరపతి ప్రతిపాదనలను ఏలూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. ఈ నగదు పరపతిని ఉపయోగించి చేనేత సహకార సంఘములు తమ సభ్యులకు నిరంతరము పని ద్వారా ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 11 చేనేత సహకార సంఘములకు రూ.93.88 లక్షలను నగదు పరపతిని డిసిసిబి బ్యాంకు ద్వారా మజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో చేనేత మరియు జౌళి శాఖ ఉప సంచాలకులు బి.ధనుంజయ రావు, జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, టెక్నికల్ సూపరింటెడెంట్ వివర్స్ సర్వీస సెంటర్ ఢిల్లీ రావు, జెటిఓ గౌరీ ప్రసాద్, అసిస్టెంట్ కోపరేటివ్ రిజిస్ట్రార్ ఫణి, బి.హనుమంత రావు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీలు







కోట జూన్ 24 (శ్రీ చక్ర): కోట మండలంలోని పలు పలు పాఠశాలలను మంగళవారంవిద్యాశాఖాధికారి -1 జి.శైలజ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,ఎన్ టీ ఆర్ గిరిజిన కాలనీ, చెందోడు పాఠశాలను తనిఖీ చేయడంజరిగింది.అందులోభాగంగాపాఠశాల పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగింది.అందరూ పిల్లలను తప్పనిసరిగా ప్రతిరోజూ పాఠశాలకు పరిశుభ్రంగా పంపాలని,కాలనీ లోని బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ,5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలందరినీ 1వ తరగతిలో చేర్చాలని సూచించారు.ప్రభుత్వం ఇచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ ను పిల్లలందరూ ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరూ 3 జతల యూనిఫామ్ కుట్టించుకొని పాఠశాలకు శుభ్రంగా అందంగా రావాలని సూచించారు. ప్రస్తుతం ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా పాఠశాలలో పిల్లల నమోదు సంఖ్య పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.వీరి వెంట పాఠశాల ఉపాధ్యాయులు రమేష్,కోటేశ్వరరావు, ఆయా సునీత,పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.

## ప్యూరిఫైర్ వాటర్ కూలర్ బహుకరణ




కోట జూన్ 24 (శ్రీ చక్ర): ఈ నెలలో రిటైర్ కాబోతున్న జరుగుమల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయిరాలు దుంపల.పద్మావతి మండలవిద్యాశాఖ కార్యాలయమునకు వాటర్ ప్యూరిఫైర్ బహూకరించారు.అనంతరం దుంపల పద్మావతికి ఎంఈఓ కార్యాలయ అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి 1 జి.శైలజ,రవి కుమార్,జనార్ధన్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల పేడ పై అవగాహన






కోట జూన్ 24 (శ్రీ చక్ర) : కోట మండలంలోని తిన్నెలపూడి లో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో బాగంగా మంగళవారం మండల వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్,వీపీ ఏ,ఎటిఎం మోడల్స్ స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రత్యక్షంగా చేసిన పేడ తయారీ యొక్క విధివిధానాలను చూడటం జరిగింది. ఘన జీవామృతం 100 కేజీ లు తయారు చేయడం జరిగింది.దీనికి కావలసిన పదార్థాలు శనగపిండి 1కేజీ బెల్లం 1కేజీ పేడ 100 కేజీ లు ఆవు మూత్రం తగినంత ఉపయోగాలు భూసారం కోసం వివరించారు.ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ ఐ శ్రీనివాసులు ఎల్ఐ పద్మ ఐసిఆర్టి శివకుమారి లీడ్ ఫార్మర్స్ పాల్గొన్నారు.

## నేడు విడతల వారి విద్యుత్కు అంతరాయం

రామచంద్రపురం, జూన్ 24 (శ్రీచక్ర) ఏపీ ట్రాన్స్కో లో ప్రధానమైన 132 కెవి సామర్లకోట- రామచంద్రాపురం డబుల్ సర్క్యూట్ వన్ అండ్ టూ లో ఏపీ త్రయం దగ్గర పాడైపోయిన కండక్టర్ ను, ఎక్విప్మెంట్ మార్పు చేయుటలో భాగంగా యీ నెల 25వ తేదీ బుధవారం న మొత్తం 33 కె.వి లీడర్స్ అలాగే 11 కె.వి లీడర్స్ చుట్టుప్రక్కల ఏరియాలలో రామచంద్రపురం మండలం కె. గంగవరం, రాయవరం కపిలేశ్వర , ద్రాక్షారామంలో ఉదయం 06.00గంటల నుండి సాయంత్రం06.00 గంటల మధ్యలో అప్పుడప్పుడూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని కావునా యావన్మంది విద్యుత్ వినియోగ దారులు ఇలాంటి అంతరాయనికి సహకరించాలని విషయం గ్రహించి తగు ఏర్పాట్లు చేసుకోవలసినదిగా , రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ. కె రత్నాలరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



## సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు కల్పించాలి.ఆర్డీవో అఖిలకు వినతిపత్రం.





రామచంద్రపురం, జూన్ 24 (శ్రీచక్ర)గ్రామ సచివాలయ ఉద్యోగులలో ఇప్పటికీ కొన్నిడిపార్ట్మెంట్లో పలువురికిప్రమోషన్ ఛానెల్ చూపలేదని ప్రభుత్వం వెంటనే అన్ని డిపార్ట్మెంట్లుకు చెందిన వారికి సీనియర్టీ ప్రకారం ప్రమోషన్స్ కల్పించి ఆ తర్వాత మాత్రమే రేషనలైజేషన్ చేయాలని రామచంద్రపురం మండల సచివాలయ ఉద్యోగులు రామచంద్రపురం ఆర్డీవో దేవరకొండ కలిసి తమ డిమాండ్లుతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు .ఈమేరకు మంగళవారం ఇక్కడకు విచ్చేసిన పలువురు గ్రామ సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ సీనియారిటీ జాబితా విడుదల చేసి దాని ప్రకారం పారదర్శకంగా బదిలీలు జరపాలని ,సొంత మండలం లో 5 సం.లు పూర్తయిన వారు వేరే మండలం బదిలీ తప్పని సరి అనే నిబంధన సవరించాలని ,వార్డు సచివాలయ ఉద్యోగులకు జీవో నెంబర్ 5నిసవరించి జీవో6 ఇచ్చినట్టుగానే,తమకు కూడా నేటివ్ మండలంలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే సచివాలయ ఉద్యోగులు ముఖ్యంగా మహిళా ఉద్యోగులు వేరే మండలానికి తప్పనిసరి బదిలీ వల్ల విధి నిర్వాహణలో పలు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఈసంధర్బంగా తెలిపారు.ఏ ప్రభుత్వ ఉద్యోగులకి లేని సొంత మండల నిబంధన తమకే ఎందుకని ఈ విషయమై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. అదేవిధంగా నోషనల్ ఇంక్రిమెంట్స్ కు సంబంధించిన ఉత్తర్వులు , పెండింగ్ లో ఉన్న బకాయి సొమ్ములు వెంటనే విడుదల చేయాలని ఈసంధర్బంగా కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం అవుదాం:టిటిపి నేత మంత్రి తండ్రి సత్యం




రామచంద్రావురం, జూన్ 24(శ్రీచక్ర)పార్టీ సంస్థాగత ఎన్నికల కోసం నియమించబడిన కమిటీలు, అనుబంధ సంస్థల శ్రేణులు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని తెలుగుదేశం నాయకులు , మంత్రి తండ్రి సత్యం ఆపార్టీ శ్రేణులకు పిలువునిచ్చారు. మంగళవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామచంద్రపురం నియోజవర్గ ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు రిమ్మలపూడి వేణుగోపాల్ దొర ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికాలం పూర్తయిన సందర్భంలో ఘనంగా సుపరిపాలన తొలి అడుగు సంబరాలు జరుపుకున్నామని, అదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను కలుపుకుని ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడాదిలోపే అమలు చేసి ప్రజల మన్ననలు పొందామని వివరించారు. పార్టీకు పునాదులైన కార్యకర్తలను వార్డు, గ్రామ స్థాయి నుంచి చైతన్యపరచి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల పరిశీలకులు కాకినాడ రామారావు, రిమ్మలపూడి వేణుగోపాల్ లు మాట్లాడుతూ క్లస్టర్ ఇన్చార్జిలు,యూనిట్, బూత్ ఇన్చార్జిలు, అనుబంధ కమిటీ సభ్యులు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వినియోగంతో క్యాన్సర్ ముప్పు

### వరదయ్యపాళెం వైద్యాధికారి డాక్టర్ బి.ద్వైతస్విమ్స్ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్




వరదయ్యపాలెం, జూన్ 24(శ్రీచక్ర):బీడీ,సిగరెట్,గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తుల వినియోగంతో నోటి క్యాన్సర్,ఊపిరితిత్తుల క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉందని వరదయ్యపాళెం వైద్యాధికారి డాక్టర్ బి.ద్వైత తెలిపారు. టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో మంగళవారం వరదయ్యపాళెం పిహెచ్ సి పరిధిలోని వరదయ్యపాళెం-2,మరదవాడ గ్రామాల్లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు,మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి,షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు,పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు,మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.మహిళలు,పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు.వరదయ్యపాళెం పిహెచ్ సి పరిధిలో జూన్ 26న సంతవేలూరు,కదూరు నందు,బిఎన్.కండ్రిగ పిహెచ్ సి పరిధిలో..జూన్ 27న ఆళత్తూరు,ఎన్పీ కోట, జూన్ 30న గాజుల పెళ్లూరు,పుత్తేరి జరుగుతుందని తెలిపారు.స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్ పర్యవేక్షణలో జరిగినది.ఈ కార్యక్రమాల్లో స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చైతన్య భాను, డాక్టర్ పద్మావతి,జడ్పీటీసీ కె.వెంకటేశ్వర్లు,డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు,సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ చంద్రశేఖర్, కార్యదర్శి బసిరెడ్డి,హెచ్ఎం రమణయ్య,స్థానిక నాయకులు యుగంధర్ రెడ్డి,ఎం.నిర్మల్, వినోద్ కుమార్, పిహెచ్ ఎన్ ఎస్.శాంతి,సిహెచ్ వోలు ఎస్.కృష్ణమరాజు,కె.స్వప్న, ఏఎన్ఎంలు జి.శాంతకుమారి,కె.సునీత,మెర్సీ,స్థానిక వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మన్నెముద్దు దంపతుల పెళ్లి రోజు సందర్బంగా ఆటవస్తువులు వితరణ

సూళ్లూరుపేట,జూన్ 24(శ్రీచక్ర):తిరుపతి జిల్లా,సూళ్లూరుపేట కు చెందిన మన్నెముద్దు పద్మజ -శ్రీనివాసులు దంపతులు 35 వ పెళ్లి రోజు వేడుకలు సరస్వతి శిశుమందిర్ నందు చిన్న పిల్లల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి శిశుమందిర్ మాతాజీలు సులోచన,అరుణ,సువర్చలకు సుమారు 25 వేల రూపాయలు విలువ చేసే చిన్న పిల్లల ఆటవస్తువులను అందజేశారు.ఇందులో జారుడు బల్ల,సైకిల్,చిన్న స్విమ్మింగ్ పూల్, ఊయల తదితరులు వస్తువులు ఉన్నాయి.సామాజిక కార్యకర్తగా తమదైన శైలిలో సేవలు అందిస్తున్న మన్నెముద్దు పద్మజ-శ్రీనివాసులు దంపతులను ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్,డివిజనల్ విజిలెన్స్ అండ్ మానెటరింగ్ కమిటీ మెంబెర్ గుత్తి త్యాగరాజు ప్రసంశించారు.ఆచార్య భరద్వాజ సేవా సంస్థ అధినేత మన్నెముద్దు చంద్రబాబు,చిన్న పిల్లల నడుమ పెళ్లి రోజు వేడుక చేసుకోవడం,పిల్లలకు ఆటవస్తువులు అందజేయడం అభినందిచ్చదగ్గ విషయం అన్నారు.ఈ కార్యక్రమంలో నాప కుమారస్వామి,పిచ్చిక సూరిబాబు,రమణయ్య, బండారు శారద,బెజవాడ విజయమ్మ, బుద్ధి విజయలక్ష్మి,కాశం శెట్టి నిర్మల, కుమారి,శిరీష,సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సుభాష్ కు కేంద్ర మంత్రి ప్రశంసలు.
## మంత్రి సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల కితాబు.



రామచంద్రపురం, జూన్ 24(శ్రీచక్ర)కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. అమరావతిలో జరిగిన సమావేశంలో ఇందుకు వేదిక అయింది. సుభాష్ ఎలా ఉన్నారు అంటూ ఆప్యాయంగా తొలుత క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం నియోజవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. ఇటు ప్రభుత్వ పరంగానే కాకుండా వ్యక్తిగతంగా చాలా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని విన్నాను చాలా ఆనందం అనిపించింది. మీ సేవా నిరతిని ఎప్పటిలాగే కొనసాగించండి. ప్రజల్లో మీ సేవా కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోతాయి శభాష్ అంటే భుజం తట్టి ప్రశంసించారు. ఆధ్యాంతం చిరునవ్వు చిందిస్తూ వీరి ఇరువురి సంభాషణ కొనసాగింది. అనంతరం శాఖపరమైన కొన్ని అంశాలకు సంబంధించి కేంద్ర మంత్రి దృష్టికి మంత్రి సుభాష్ తీసుకెళ్లారు. కేంద్రమంత్రి స్పందిస్తూ త్వరలోనే మరోసారి కలిసి అభివృద్ధిపై చర్చించుకుందాం అని అన్నారు. ఈ ఆసక్తికర సంఘటనను పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆసక్తికరంగా గమనించడం విశేషం.

## కాజులూరు విద్యార్థిని రామలక్ష్మి ట్రిబుల్ ఐటీకి ఎంపిక.పలువురు అభినందనలు.



కాజులూరు, జూన్ 24( శ్రీచక్ర)మండల కేంద్రమైన కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినవిద్యార్థిని వాసిరెడ్డి రామలక్ష్మి ట్రిపుల్ ఐటి నూజివీడు కిఎంపికైనదనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి మీడియాకు తెలియజేశారు. ఈమేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇదే విద్యార్థినికి ఇటివల రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డు కూడా ఇచ్చి సత్కరించిందని తెలియజేశారు. అవార్డుతో పాటు 20 వేల రూపాయలు నగదు, మెడల్ తోపాటు ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి, పలువురు ప్రజాప్రతినిధుల చేతులమీదుగా అందంజేసారని తెలిపారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అమ్మాయిని స్ఫూర్తిగా తీసుకొని మరింత ప్రగతిని సాధించడం ద్వారా తల్లిదండ్రులకు, పాఠశాలకు తద్వారా గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని మూర్తి ఈసంధర్బంగా పిలుపునిచ్చారు. ఈ అమ్మాయిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్ , జాన్ లు ,పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్,షేక్ వలీ భాషా, రాజేశ్వరీదేవి, విషయం తెలిసిన స్థానిక నేతలు తదితరులు విద్యార్థిని రామలక్ష్మి ని ఈసంధర్బంగా అభినందించారు.

## మంత్రి నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



వరదయ్యపాలెం,జూన్ 24(శ్రీ చక్ర):రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాద పూర్వకంగా కలిశారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అనంతరం మంత్రి నారా లోకేష్ ని కలిసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ విద్యార్థులకు మెరుగైన విద్య అందే విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా సహకారాలు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి సబ్జెక్టులు ఉపాధ్యాయులు ఉండే విధంగా,టీచర్లు కొరత లేకుండా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.విద్యాశాఖమంత్రినారా లోకేష్ కూడా ఎమ్మెల్యే వినిపించిన ప్రతి సమస్యకు సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు

# మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

విజయవాడ, జూన్ 24,ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులుతున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే, అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు.. గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## వెలుగులోకి నిత్య పెళ్లి కూతురు కతలు

ఏలూరు, జూన్ 24 పెళ్లయి విడాకులు తీసుకున్నారా.. లేదా వివాహం కాలేదన్న డిప్రెషన్లో ఉన్నారా.. అయితే మీకు ఫోన్ ద్వారా కానీ, ఎవరైనా పెళ్లిళ్ల బ్రోకర్ల ద్వారా కానీ మీకు చక్కని అమ్మాయి ఉంది.. చాలా మంచిది.. చాలా అందంగా ఉంటుంది.. అంటూ చెబితే మీరు అమ్మాయి ఫోటోచూసి ఉబ్బితబ్బిబ్బయ్యి పోకండి.. ఇలా చాలా మందే ఇలా మోసపోయారు.. ఈ విషయం ఎవరో చెబితే పెద్ద విషయం కాదు కానీ స్వయంగా మోసపోయిన బాధితులే బాబోయ్ ఈ నిత్య పెళ్లి కూతురు వలలో పడి మోసపోయామని ఏకంగా జిల్లా ఎస్పీకే ఫిర్యాదు చేశారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ కు నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన బేతి వీర దుర్గ నీలిమ, ఆమె తల్లి బేతి వీరలక్ష్మి, రామకృష్ణ, కళ్యాణ్ లు ఆర్థిక స్థిరత్వం కలిగి విడాకులు తీసుకున్న పురుషులను టార్గెట్ గా చేసుకుని మోసం చేస్తున్నారని ఇటీవలే పశ్చిమ గోదావరి జిల్లాలో కేసు నమోదయ్యింది.. అయితే ఈ కేసు విషయంలో న్యాయం కోరుతూ నిత్య పెళ్లికూతురిపై అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణరావుకు బాధితులు సోమవారం ఫిర్యాదు చేశారుతమ లాంటి వారిని మోసం చేసి 12 పెళ్లిళు చేసుకుందని, ఆ తరువాత తమ వద్ద మొత్తం డబ్బు,బంగారం లాగేసి ఆపై సెక్షన్ 498 కేసులు పెట్టి వేధిస్తోందని వారంతా జిల్లా ఎస్పీ వద్ద వాపోయారు.. ఈ నిత్య పెళ్లికూతురు వలలో పడి మోసపోయిన తమకు న్యాయం చేయాలని వారు ఎస్పీకు విజ్ఞప్తి చేశారు..వైవాహిక జీవితంలో మనస్పర్థలు వచ్చో లేక మరే కారణం చేతనైనా విడిపోతే వారిలో చాలా మంది డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి మానసికంగా ఇబ్బందులు పడుతుంటారు.. సరిగ్గా ఈ నిత్య పెళ్లికూతురుకు వీళ్లే టార్గెట్‌గా మారుతున్నారని బాధితులు వాపోయారు. విడాకులు తీసుకుని డిప్రెషన్ లో ఉన్న పురుషులకు మాయ మాటలు చెప్పి వివాహం వరకు తీసుకువెళతారని, ఈ లోపు వారి నుండి అందినకాడికి డబ్బును దోచుకుని, బాధితులు తిరగబడితే తప్పుడు కేసులు పెట్టి వేధించేవారన్నారు. ఈ విధంగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన 12 మంది పురుషులను మోసం చేసి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకుని పరారయ్యారని బాధితులు గొల్లు మన్నారు.. ఇటీవల నిత్య పెళ్ళి కూతురు బేతి వీర దుర్గా నీలిమపై కేసులు నమోదు కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. సోమవారం నరసాపురం, పాలకొల్లు, కొవ్వూరు పట్టణాలకు చెందిన ముగ్గురు బాధితులు జిల్లా ఎస్పీ కృష్ణారావును కలిసి ఫిర్యాదు చేశారు. తమలాగ మరి ఎవరూ మోసపోకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసామన్నారు. నిత్య పెళ్లికూతురు కాజేసిన సొమ్మును తిరిగి తమకు ఇప్పించాలని బాధితులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బయటకు వచ్చని వారు చాలా తక్కువేనని, పరువు కోసం చాలా మంది బయటకు రాకపోవడంతో నిత్యపెళ్లికూతురు, ఆమె కుటుంబం ఇదే పనిగా పెట్టుకుని ఎంతో మంది జీవితాలతో ఆడుకుంటున్నారని వారు వాపోయారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

అనకాపల్లి,అనకాపల్లి జిల్లా పరవాడ మండలం లంకెలపాలెం జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.వైజాగ్ నుండి అనకాపల్లి వెళ్తున్న లారీ ఒక కారును బలంగా ఢీ కొట్టింది. కారులో నలుగు రు వ్యక్తులు ఉండగా అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందారు.లారీ బ్రేకులు ఫెయి ల్ కారణంగా ప్రమాదం జరిగినట్లు తెలు స్తోంది. దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## చెంగల్ పట్టు ఎక్స్ ప్రెస్ లో దోపిడి దొంగల హల్ చల్

అనంతపురం అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం కోమలి వద్ద రైలులో దోపిడీ జరిగింది. ముంబయి నుంచి చెన్నై వెళ్తున్న చెంగల్ పట్టు ఎక్స్ప్రెస్ లో దోపిడీ దొంగలు హల్ చల్ చేసారు. ఎస్1, ఎస్2 బోగీల్లో ప్రయాణికుల నుంచి దోచుకున్నారు.

కోమలి వద్ద సిగ్నల్ వైర్లు కత్తిరించడంతో ఎక్స్ ప్రెస్ రైలు నిలిచింది. సిగ్నల్ చూపకపోవడంతో నిలిచిన రైలు బోగీల్లోకి దొంగలు చొరబడిన ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేసిరు. అందినకాడికి దోచుకున్నారు.

## వైసీపీకి కలిసి రాని కాలం

గుంటూరు, జూన్ 24, వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్షాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమీ సైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నారు. నిర్లక్ష్యంతో చావుకు కారణమని భావించి బీఎన్ఎస్ 106(1)) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. దర్యాప్తులో దొరికిన పుటేజీలు ఆధారంగా కల్పబుల్ హోమిసైడేనని నిర్ధారణకు వచ్చారు అధికారులు. చివరకు ఈ సెక్షన్ జత చేశారు.జగన్ సహా మిగతా నిందితులపై ఈ సెక్షన్ పెట్టారు పోలీసుల. నేరం నిరూపణ అయితే ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు విధించే అవకాశముందని కొందరు అడ్వకేట్లు చెబుతున్నమాట. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా రెండూ విధించేందుకు అవకాశముందని అంటున్నారు. ఈ సెక్షన్ పూర్తిగా నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ అని అంటున్నారు. నేరానికి ప్రేరేపించారనే అభియోగంపై బీఎన్ఎస్ 49 సెక్షన్‌ను ఈ కేసులో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఫుటేజ్ ఉండడంతో అధినేత జగన్‌కు కష్టాలు తప్పవని అంటున్నారు నేతలు, కేడర్. కేసు వేగంగా దర్యాప్తు న్యాయస్థానం ముందుకు వస్తే జగన్‌కు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరోవైపు సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు అమరావతి మహిళలు. ఆయనకు మద్దతుగా మాట్లాడిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. 'సాక్షి ఛానల్‌పై కడుపు మంటతో నిరసన వ్యక్తం చేస్తున్నారని చెబుతూనే మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాదు అమరావతి మహిళలను పిశాచులు, రాక్షసులు, రెండు కలిసిన సంకరజాతికి చెందినవారుగా వర్ణించారు. ఆ తెగకు చెందినవారిగా కనిపిస్తున్నారని, అలాంటి వారు మాత్రమే చేస్తారని' వ్యాఖ్యానించారు. తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా సజ్జల వ్యాఖ్యలు చేశారని భావించింది మాదిగ కార్పొరేషన్. ఆ సంస్థ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళలను హేళన చేయడంతోపాటు వారి పుట్టుకను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేరోజు అధినేత, కీలక నేతపై కేసులు నమోదు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతోంది కేడర్.

## లడ్డూ కష్టాలకు ఫుల్ స్టాప్...

తిరుమల, జూన్ 24,తిరుమల శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తులకు లడ్డూ కష్టాలు తొలగించేందుకు కియోస్క్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దర్శన టికెట్ లేదా ఆధార్ నెంబర్ ను కియోస్క్ మిషన్ లో ఎంటర్ చేసి అక్కడ కనిపించే క్యూఆర్ కోడ్ పై పేమెంట్ చేస్తే రసీదు వస్తుంది. అది తీసుకెళ్లి కౌంటర్ లో అందిస్తే లడ్డూలు పంపిణీ చేస్తారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుని భక్తుల సేవలు మరింత సులభతరం చేసే విధంగా టీటీడీ వినూత్న ఏర్పాట్లు చేసింది. తిరుమలలో లడ్డూ కౌంటర్ల వద్ద కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసింది. సాధారణంగా లడ్డూ ప్రసాదం కావాలంటే నేరుగా కౌంటర్ వద్దకు వెళ్లి ఆధార్ కార్డ్ లేదా దర్శన టికెట్లు చూపించి భక్తులు లడ్డూలు తీసుకునే వారు. అయితే, టీటీడీ నూతన విధానం తీసుకొచ్చింది. ప్రయోగాత్మకంగా 5 కియోస్క్ మెషీన్లను లడ్డూ కౌంటర్ల దగ్గర ఏర్పాటు చేసింది.ఈ మెషిన్ లో భక్తులు తమ దర్శన టికెట్ టోకెన్ నెంబర్ లేదా ఆధార్ నెంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత వారికి క్యూఆర్ కోడ్ వస్తుంది. దాన్ని ఫోన్ లో స్కాన్ చేయడం ద్వారా పేమెంట్ చేయాలి. ఆ తర్వాత ఒక స్లిప్ వస్తుంది. దాన్ని కౌంటర్ లో చూపిస్తే లడ్డూలు ఇస్తారు. దర్శన టికెట్ లేని భక్తులు సైతం లడ్డూలను పొందొచ్చు. అలాంటి భక్తులు తమ ఆధార్ నెంబర్ ను కియోస్క్ మెషిన్ లో నమోదు చేసి రెండు లడ్డూలను పొందొచ్చు. ఈ కొత్త సిస్టమ్ ని టీటీడీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ విధానం అన్నప్రసాదంలో ఉంది. డోనర్లు 99వేల రూపాయల వరకు నేరుగా డొనేషన్ చేసుకునే విధంగా ఇలాంటి కియోస్క్ మిషన్లు పెట్టింది.తాజాగా తిరుమల లడ్డూ కౌంటర్లలో కూడా కియోస్క్ మిషన్లను టీటీడీ ఏర్పాటు చేసింది. భక్తులు మరింత సులభతరంగా లడ్డూలు పొందే అవకాశం ఉందని టీటీడీ అంటోంది. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రస్తుతం 5 కియోస్క్ మిషన్లు ఏర్పాటు చేశారు. భక్తులు వీటి ద్వారా లడ్డూలు పొందుతున్నారు. కొన్ని రోజుల పాటు దీన్ని పరిశీలన చేసి ఇందులో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేసే విధంగా టీటీడీ దృష్టి పెట్టింది. అన్నప్రసాదం కేంద్రంలో డొనేషన్లు సమర్పించడానికి, లడ్డూలు పొందడానికి కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసిన టీటీడీ త్వరలో గదులు పొందడానికి కూడా కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం.





## ఏపీలో మరో నేషనల్ హైవేకు మహర్దశ

విజయవాడ, జూన్ 24, ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో భాగంగా 216హెచ్ జాతీయ రహదారికి మోక్షం కలిగింది. పెడన-లక్ష్మీపురం మధ్య 120.85 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారిని రూ.4245 కోట్లతో విస్తరించనున్నారు. ఈ హైవే గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు మీదుగా లక్ష్మీపురం వరకు వెళ్తుంది. ఈ హైవే వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందడంతో పాటు వాహనాల రద్దీ కూడా తగ్గుతుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలకు సంబంధించి కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఈ క్రమంలో మరో హైవేకు మోక్షం కలిగింది. 216హెచ్ జాతీయ రహదారిలో పెడన-లక్ష్మీపురం మధ్య విస్తరించనున్నారు. ఈ 216హెచ్ రహదారి 120.85 కి.మీ మేర నాలుగు వరుసలుగా రూ.4245 కోట్లు కేటాయించారు. ఈ హైవే విషయానికి వస్తే.. పెడన నుంచి మొదలై.. 'గుడివాడ, హనుమాన్‌జంక్షన్, నూజివీడు, విసన్నపేట మీదుగా లక్ష్మీపురం' వరకు వెళ్తుంది. ఈ రహదారి విస్తరణ వల్ల పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయని.. అలాగే వాహనాల రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు.ఈ నేషనల్ హైవే విస్తరణలో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో 9 చోట్ల బైపాస్‌ను నిర్మించాలని ప్లాన్ చేశారు. గుడివాడలో 15.3 కిలోమీటర్ల మేర.. హనుమాన్‌జంక్షన్‌లో 12.5 కిలోమీటర్ల మేర.. గుడ్లవల్లేరులో 6.7 కిలోమీటర్ల మేర బైపాస్‌లు రానున్నాయి. అన్నవరంలో 2.9 కి.మీ మేర, పుట్టగుంటలో 2.4 కి.మీ చిన్న బైపాస్‌లు వస్తాయి. మొత్తం 54.6 కి.మీ మేర బైపాస్‌లు.. హనుమాన్ జంక్షన్‌లో రైల్వే లైన్ క్రాసింగ్ దగ్గర ఆర్వోబీ ప్లాన్ చేశారు. మరికొన్ని బ్రిడ్జిలు, కల్వర్టులు కూడా రానున్నాయి. ఈ మేరకు ఈ హైవేకు సంబంధించి అధికారులు డీపీఆర్ సిద్ధం చేశారు. ఈ హైవేకు అన్ని అనుమతులు అయ్యాక పనులు మొదలవుతాయంటున్నారు అధికారులు. ఈ హైవే విస్తరణ కోసం 700 ఎకరాల భూమిని సేకరించాలని.. దీనికి రూ.500 కోట్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. రెవెన్యూ అధికారులు భూమి ధరలను లెక్కించి.. ఆ తర్వాత దాని ప్రకారం పరిహారం అందజేస్తారు.ఈ నేషనల్ హైవేతో తెలంగాణకు, మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం కూడా ఏర్పడుతుందని చెబుతున్నారు. ఖమ్మం నుంచి గ్రానైట్‌ను మచిలీపట్నం పోర్టుకు తరలించడం ఈజీగా ఉ ంటుందంటున్నారు. నూజివీడు మామిడి పండ్లను రవాణా అనుకూలంగా ఉంటుంది. ఈ హైవే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంగా వెళు తుంది.. దీంతో రాజధానికి కూడా జనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోతుందంటున్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఉంటుంది. మల్లవల్లి ఇండస్ట్రియల్ పార్క్‌కు కూడా ఉపయోగంగా ఉంటుంది. ఈ 216 హైవే?కు అనుసంధానంగా ఒంగోలు-కత్తిపూడి మధ్య ఆక్వా ఉత్పత్తులు, ఎగుమతులకు వీలుగా ఉంటుంది. డీపీఆర్ పూర్తి చేయడంతో అన్ని అనుమతులు రాగానే పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.

## అమరగానం... ఏమైంది...

విశాఖపట్టణం, జూన్ 24, వైసీపీలో మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు విపక్షాలపై ఒంటికాలు మీద లేచే గుడివాడ అమర్ నాథ్, ఇప్పుడు నోటికి అచితూచి పని చెబుతున్నారట. అసలు మీడియా ముందుకు రావడానికి కూడా ఇష్టపడట్లేదట. వైసీపీ ఘోర పరాజయం తర్వాత పార్టీ తరఫున మీడియా ముందుకు వచ్చి వాయిస్ వినిపించే అతి కొద్దిమంది నేతల్లో గుడివాడ ఒకరిగా ఉంటూ వచ్చారు.ఉమ్మడి విశాఖ జిల్లా రాజకీయాలు, సమస్యలు, రాష్ట్రస్థాయి అంశాలపై కూడా గుడివాడ అమర్ విశాఖ నుంచే గళం వినిపించేవారు. అయితే కొద్ది రోజులుగా ఆయన పూర్తిగా సైలెంట్ అయ్యారు. అసలు పార్టీలో ఉన్నారా.? లేరా అన్నట్లుగా మారిపోయింది ఆయన తీరు. పార్టీతో అంటీముట్టనట్టుగా వ్యవహరిస్తున్న గుడివాడ తీరును చూసి ఆయన వెంట తిరిగే కొద్దిమంది నేతలే ఆశ్చర్యపోతున్నారట. సొంత పార్టీ నేతలే ఆయన సినిమా అయిపోయిందని చర్చించుకుంటున్నారట.పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత ఆప్తుడుగా చెప్పుకునే గుడివాడ అమర్నాథ్ ఇప్పుడు పార్టీకి టచ్ మీ నాట్ అన్నట్లుగా ఉండటానికి కారణాలేంటనే దానిపై రాజకీయవర్గాలలో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. దీని వెనుక అత్యంత బలమైన కారణాలే ఉన్నాయట. రెండున్నరేళ్ల పాటు మంత్రి పదవి అనుభవించిన గుడివాడ అమర్‌నాథ్ పార్టీ అధినేత జగన్ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన వర్గీయులే చెబుతున్నారు.తాను కోరుకున్న నియోజకవర్గానికి తనను ఇంచార్జ్‌గా నియమించలేదన్న అసంతృప్తి ఆయనలో బాగా పెరిగిపోయిందంటున్నారు. అందుకే అధినేత జగన్‌పై గుడివాడ అమర్ తీవ్ర అసహనంతో ఉన్నారని విశాఖ వైసీపీలో చర్చ జరుగుతోంది. అందుకే పార్టీ ఆఫీస్ ముఖం కూడా చూడటం లేదట గుడివాడ అమర్. ఇందుకు కారణం ఆయన కోరుకున్న విశాఖ నగర నియోజకవర్గ ఇంచార్జ్ పదవి దక్కకపోవడమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.గత ఎన్నికల్లో గుడివాడ అమర్నాథ్ గాజువాక నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గాజువాక నుంచి టీడీపీ అభ్యర్థి పల్లా శ్రీనివాస్ గుడివాడ అమర్‌పై విజయం సాధించారు. దీంతో ఆయన ఏకంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే గుడివాడ అమర్ విశాఖలో వాలిపోయారు. విశాఖ నగర పరిధిలో ఏదో ఒక నియోజకవర్గాన్ని తనకు అప్పగిస్తారని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.కానీ జగన్ మాత్రం గుడివాడకు విశాఖ నగరం, రూరల్ కూడా కాకుండా చోడవరం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. దీంతో గుడివాడ తీవ్ర అసంతృప్తికి గురయ్యారట. అక్కడితో ఆగకుండా విశాఖ జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా గుడివాడను పీకేశారు జగన్. ఇది తనకు పొమ్మనలేక పొగపెట్టినట్లేనని భావిస్తున్నారట అమర్. 2019 ఎన్నికల్లో అనకాపల్లి నుంచి పోటీ చేసి గెలిచి మంత్రిగా ఉన్న ఆయనను ఆ నియోజకవర్గ నుంచి తప్పించి చివరి నిమిషంలో గాజువాక టికెట్ ఇవ్వడమే అవమానంగా ఫీల్ అవుతుంటే..ఎన్నికల తర్వాత గాజువాక ఇంచార్జ్ గానైనా కొనసాగించకుండా, జిల్లా పార్టీ అధ్యక్ష బాధ్యతలు కూడా లేకుండా చేయడంతో..తీవ్ర నిరాశలో ఉన్నారట గుడివాడ.అందుకే పార్టీకీ, పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ సైలెంటైపోయారని టాక్ వినిపిస్తోంది. మంత్రిగా ఉన్నప్పుడు సీనియర్లను కూడా లెక్కచేయకపోవడం, తనంతటి వాడే పార్టీలో లేడు అన్నట్లుగా బిహేవ్ చేయడంతోనే..గుడివాడకు గ్రౌండ్ పాలిటిక్స్ తెలుసొచ్చేలా చేయడానికే పార్టీ స్కెచ్ వేసిందని అంటున్నారు. అసంతృప్తిలో ఉన్నప్పటికీ మళ్లీ పాత రోజులు వస్తాయని గంపెడు ఆశలతో ఎదురు చేస్తున్నారట గుడివాడ. ఆయన ఆశలు నెరవేరుతాయో లేదో చూడాలి మరి.

# స్పోర్ట్స్ న్యూస్

# కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ సెంచరీలు.. సంజీవ్ గోయెంకా రియాక్షన్ ఇదే!

స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ ఐపీఎల్ 2025లో అంతగా రాణించకపోయినా, టెస్ట్ క్రికెట్ తన అసలు ఆట అని మరోసారి నిరూపించాడు. ఒక టెస్ట్ మ్యాచ్‌లో రెండు సెంచరీలు సాధించిన రెండో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ నిలిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన హెడింగ్లీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ 140 బంతుల్లో 15 ఫోర్లు, 3 సిక్సర్లతో 118 పరుగులు చేశాడు. జింబాబ్వేకు చెందిన ఆండీ ఫ్లవర్ తర్వాత టెస్ట్ మ్యాచ్‌లోని రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీ చేసిన రెండవ వికెట్ కీపర్‌గా పంత్ నిలవడంతో లక్నో సూపర్ జెయింట్స్ యజమాని సంజీవ్ గోయెంకా అతనికి అభినందనలు తెలిపారు. హెడింగ్లీ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ ప్రారంభంలో నెమ్మదిగా ఆడాడు. కానీ రెండో సెషన్ ప్రారంభం కాగానే రిషబ్ పంత్ వేగంగా పరుగులు చేయడం ప్రారంభించాడు. రిషబ్ పంత్ బ్రైడన్ కార్స్,బెన్ స్టోక్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌ల బౌలింగ్‌లో భారీగా పరుగులు రాబట్టాడు. షోయబ్ బషీర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి రిషబ్ పంత్ తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. దీనికి ముందు రిషబ్ పంత్ మొదటి ఇన్నింగ్స్ లో 134 పరుగులు చేశాడు. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి) యజమాని సంజీవ్ గోయెంకా ఎక్స్ వేదికగా ఇలా రాసుకొచ్చారు. "చాలా బాగుంది! రిషబ్ పంత్ వరుసగా రెండు సెంచరీలు చేశాడు. దూకుడుగా, సాహసోపేతంగా, అద్భుతంగా. చరిత్రలో టెస్ట్ రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీ చేసిన రెండో వికెట్ కీపర్ మాత్రమే." అంటూ సంజీవ్ గోయెంకా ట్వీట్ చేశారు. సంజీవ్ గోయెంకా కేఎల్ రాహుల్‌కు తన తొమ్మిదో టెస్ట్ సెంచరీకి కూడా అభినందనలు తెలిపారు. కుడిచేతి వాటం బ్యాటర్ కేఎల్ రాహుల్ 247 బంతుల్లో 137 పరుగులు చేశాడు. కేఎల్ రాహుల్ ఇన్నింగ్స్ వల్ల భారత్ ఇంగ్లండ్ కు 370కి పైగా పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. కేఎల్ రాహుల్, రిషబ్ పంత్ నాలుగో వికెట్ కు 195 పరుగుల భాగస్వామ్యాన్ని కూడా నెలకొల్పారు. సంజీవ్ గోయెంకా కేఎల్ రాహుల్ గురించి ఇలా రాసుకొచ్చారు. "కేఎల్ రాహుల్‌కు అతని సెంచరీకి కూడా అభినందనలు." అంటూ పేర్కొన్నారు. కేఎల్ రాహుల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా ఉన్నాడు. అయితే, ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు జట్టు అతన్ని రిలీజ్ చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఒక మ్యాచ్ సమయంలో, జట్టు పది వికెట్ల తేడాతో ఓడిపోయిన తర్వాత సంజీవ్ గోయెంకా రాహుల్‌ను బహిరంగంగా మందలించడం కనిపించింది. హెడింగ్లీ టెస్ట్‌లో ఉత్కంఠభరితమైన ఐదవ రోజు మిగిలి ఉంది. ఇంగ్లండ్ గెలవడానికి ఇంకా 350 పరుగులు చేయాల్సి ఉంది.




# పాకిస్థాన్ ఆటగాడితో కలిసి ఇషాన్ కిషన్ సంబరాలు..

భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య సంబంధాలు చాలా కాలంగా సరిగా లేవు. అయితే పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. ఈ నేపథ్యంలో భారత్ పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్‌లపై కూడా నిషేధం విధించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భారత వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో పాకిస్థానీ బౌలర్‌తో కలిసి ఆడుతూ కనిపించాడు. దీని కారణంగా చాలా మంది అభిమానులు ప్రశ్నలు సంధిస్తున్నారు. వికెట్ కీపర్ -బ్యాటర్ ఇషాన్ కిషన్ గత 18 నెలలుగా టీమిండియాలో లేడు. ఒకప్పుడు ప్రధాన వికెట్ కీపర్-బ్యాటర్‌గా ఉన్న ఇషాన్ కిషన్ ప్రస్తుతం టీమిండియాలోకి తిరిగి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. ఇందుకోసం ఇషాన్ కిషన్ కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరఫున ఆడుతున్నాడు. ఈ జట్టులో పాకిస్థానీ ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ అబ్బాస్ కూడా ఉన్నాడు. ఒక మ్యాచ్‌లో మొహమ్మద్ అబ్బాస్ బౌలింగ్‌లో క్యాచ్ రాగా.. దానిని వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ పట్టాడు.




ఆ తర్వాత ఇద్దరూ కలిసి సంబరాలు చేసుకుంటూ కనిపించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు అభిమానులు దీనిపై ఇషాన్ కిషన్‌ను ప్రశ్నిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 6వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. అక్కడ ఇషాన్ కిషన్ కేవలం 98 బంతుల్లోనే 87 పరుగులు చేశాడు. ఈ క్రమంలో కిషన్ 12 ఫోర్లు, 1 సిక్స్ కూడా కొట్టాడు. నాటింగ్‌హామ్‌షైర్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 487 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా రోజు ఆట ముగిసే సమయానికి యార్క్‌షైర్ జట్టు 3 వికెట్లు కోల్పోయి 153 పరుగులు చేసింది. ఇషాన్ కిషన్ చాలా కాలంగా దేశీయ క్రికెట్‌లో మంచి ప్రదర్శన చేస్తున్నాడు. కానీ ఇప్పటికీ టీమ్ ఇండియాలోకి తిరిగి రాలేకపోతున్నాడు.

# ప్రపంచ రికార్డు సృష్టించిన జో రూట్!



భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో మొదటి టెస్ట్ లీడ్స్‌లో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో గెలుపొందడానికి ఇంగ్లండ్ జట్టు 371 పరుగులు ఛేదించాలి. అయితే ఈ కీలక మ్యాచ్ ముగిసేలోపే ఇంగ్గండ్ దిగ్గజ బ్యాటర్ జో రూట్ ఓ రికార్డు విషయంలో రాహుల్ ద్రవిడ్‌తో సమంగా నిలిచాడు. జో రూట్, జోష్ టంగ్ బౌలింగ్‌లో శార్దూల్ ఠాకూర్ క్యాచ్ పట్టాడు. ఈ క్యాచ్‌తో జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రాహుల్ ద్రవిడ్ ప్రపంచ రికార్డును సమం చేశాడు. రాహుల్ ద్రవిడ్ తన 16 ఏళ్ల టెస్ట్ కెరీర్‌లో భారత్, ఐసీసీ తరఫున 164 మ్యాచ్‌లు ఆడి 301 ఇన్నింగ్స్‌లలో 210 క్యాచ్‌లు పూర్తి చేశాడు. కాగా జో రూట్ ఇంగ్లండ్ తరఫున 154 టెస్ట్ మ్యాచ్‌లలో 293 ఇన్నింగ్స్‌లలో 210 క్యాచ్‌లు పట్టాడు. జో రూట్ లీడ్స్ టెస్ట్ సందర్భంగా ఈ ఘనత సాధించాడు. దీనితో పాటు భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య టెస్ట్ మ్యాచ్‌లలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రికార్డు విషయంలో అలిస్టర్ కుక్‌తో కూడా అతను సమంగా నిలిచాడు.

టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాళ్లు వీరే..

జో రూట్(ఇంగ్లండ్): 210
రాహుల్ ద్రవిడ్(భారత్): 210
మహేల జయవర్ధనే(శ్రీలంక): 205
స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా): 200
జాక్ కల్లిస్ (దక్షిణాఫ్రికా): 200

లీడ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో జో రూట్ కేఎల్ రాహుల్ క్యాచ్ కూడా పట్టాడు. నాలుగో రోజు ఆటలోని మూడో సెషన్‌లో శార్దూల్ క్యాచ్ పట్టి, రూట్ భారత్, ఇంగ్లండ్ మధ్య ఆడిన టెస్ట్ మ్యాచ్‌లలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రికార్డు విషయంలో అలిస్టర్ కుక్‌తో సమంగా నిలిచాడు. కుక్ భారత్‌కు వ్యతిరేకంగా 30 టెస్ట్ మ్యాచ్‌లలో 38 క్యాచ్‌లు పట్టాడు. రూట్ 31 మ్యాచ్‌లలో 38 క్యాచ్‌లతో అతని రికార్డును సమం చేశాడు.

భారత్-ఇంగ్లండ్ టెస్ట్ లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన ఆటగాళ్లు వీరే..

అలిస్టర్ కుక్ (ఇంగ్లండ్): 38
జో రూట్ (ఇంగ్లండ్): 38
సునీల్ గవాస్కర్ (భారత్): 35
రాహుల్ ద్రవిడ్ (భారత్): 30
విరాట్ కోహ్లీ (భారత్): 25

కోహ్లీకి ఉన్న ప్రతిభ రోహిత్‌కు లేదు.. దిగ్గజ క్రికెటర్ షాకింగ్ కామెంట్స్

కోహ్లీకి ఉన్న ప్రతిభ రోహిత్‌కు లేదు.. దిగ్గజ క్రికెటర్ షాకింగ్ కామెంట్స్

జో రూట్ ఇంగ్లండ్ తరఫున ఇప్పటివరకు ఆడిన 65 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లలో 102 క్యాచ్‌లు పూర్తి చేశాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో జో రూట్ కంటే ఎక్కువ క్యాచ్‌లు ఆస్ట్రేలియాకు చెందిన స్టీవ్ స్మిత్ మాత్రమే పట్టాడు. స్మిత్ 53 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లలో 104 క్యాచ్‌లు పట్టాడు.

### బుమ్రా కంటే మహమ్మద్ షమినే బెస్ట్ బౌలర్: చతేశ్వర్ పుజారా

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. ఇంగ్లండ్‌తో తొలి టెస్ట్‌లో బుమ్రా ఐదు వికెట్లతో సత్తా చాటాడు. మిగతా బౌలర్లంతా విఫలమైన ఫ్లాట్ వికెట్‌పై వైవిధ్యమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే బుమ్రా టీమిండియా కోహినూర్ అని ఒకరంటే.. వరల్డ్ బెస్ట్ పేసరని మరొకరు ప్రశంసించారు. భారత దిగ్గజ పేసర్ కపిల్ దేవ్ కంటే కూడా బుమ్రా అత్యుత్తమ పేసర్ అని కొనియాడారు. కానీ టీమిండియా వెటరన్ బ్యాటర్ చతేశ్వర్ పుజారా మాత్రం భిన్నమైన వ్యాఖ్యలు చేశాడు. బుమ్రాలో ప్రత్యేకమైన బౌలింగ్ నైపుణ్యం ఉన్నప్పటికీ.. సీమ్ పొజిషన్ విషయంలో మహమ్మద్ షమినే అత్యుత్తమమని చెప్పాడు. షమి సీమ్ పొజిషన్‌కు బుమ్రా దగ్గరకు కూడా రాలేదని తెలిపాడు.

# రింకూ సింగ్ పెళ్లి వాయిదా..




న్యూఢిల్లీ: భారత క్రికెటర్ రింగూ సింగ్.. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ప్రియా సరోజ్.. ఇటీవల నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ ఇద్దరి పెళ్లి నవంబర్ 19వ తేదీన జరగాల్సి ఉంది. కానీ ఆ పెళ్లి వాయిదా పడినట్లు తెలుస్తోంది. ఇటీవల లక్నోలో చాలా గ్రాండ్‌గా ఎంగేజ్మెంట్ సెర్మనీ జరిగింది. ఆ వేడుకకు మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్, నటి జయా బచ్చన్, భువనేశ్వర్ హాజరయ్యారు. ఓ హిందీ పత్రిక ప్రకారం.. నవంబర్‌లో క్రికెట్ షెడ్యూల్ బిజీగా ఉన్న కారణంగా.. రింకూ తన పెళ్లిని వాయిదా వేసుకున్నట్లు తెలుస్తోంది. ఇరువురికి చెందిన కుటుంబాలు ఆ వాయిదాకు అంగీకారం తెలిపినట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రింకూ, సరోజ్ పెళ్లి జరిగే అవకాశాలు ఉన్నాయి. తుది తేదీని త్వరలో ప్రకటించనున్నారు. పెళ్లి కోసం వారణాసిలోని తాజ్ హోటల్‌ను తొలుత బుక్ చేసుకున్నారు. కానీ క్రికెట్ కమిట్‌మెంట్ వల్ల ఆ పెళ్లి వాయిదా వేసుకోవాల్సి వస్తోంది. ఆ హోటల్‌ను ఇప్పుడ ఫిబ్రవరి చివరినాటికి బుక్ చేసుకున్నారు. జూన్ 8వ తేదీన ఇద్దరి మధ్య రింగ్ సెర్మనీ జరిగింది. టీ20 స్పెషలిస్టు రింకూ.. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ఆడుతాడు. ప్రియా సరోజ్ .. ఎస్పీ టికెట్‌పై మచిలీషహర్ నుంచి గెలుపొందారు.

# పంత్‌ను తప్పుపట్టిన ఐసీసీ.. అతని ఖాతాలోకి ఓ డీమెరిట్ పాయింట్



లీడ్స్: ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మూడవ రోజు రిషబ్ పంత్ అంపైర్లతో అనుచితంగా ప్రవర్తించారు. ఈ నేపథ్యంలో ఐసీసీ అతనిపై చర్యలు తీసుకున్నది. అంపైర్ల పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శించిన కారణంగా.. అంతర్జాతీయ క్రికెట్ మండలి అతన్ని మందలించింది. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లోనూ సెంచరీలతో చెలరేగిన పంత్.. ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో సరైన రీతిలో ప్రవర్తించలేదని ఐసీసీ తెలిపింది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని లెవల్ 1 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ పేర్కొన్నది. అంతర్జాతీయ మ్యాచుల్లో అంపైర్ల పట్ల సరైన ప్రవర్తన కలిగి ఉండకపోవడాన్ని లెవల్ 1 అఫెన్స్‌గా చూస్తారు. ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8 ఉల్లంఘించినట్లు ఐసీసీ చెప్పింది. క్రమశిక్షణా చర్యల కింద పంత్‌కు ఓ డీమెరిట్ పాయింట్ జోడించారు. గడిచిన 24 నెలల్లో అతను తొలిసారి క్రమశిక్షణా కోడ్‌ను ఉల్లంఘించాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 61వ ఓవర్‌లో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. బంతి కండీషన్‌పై ఆన్‌ఫీల్డ్ అంపైర్లతో పంత్ చర్చించాడు. బాల్‌ను మార్చేందుకు అంపైర్లు నిరాకరించడంతో రిషబ్ పంత్ ఆగ్రహంతో తన చేతుల్లో ఉన్న బంతిని నేలకు కొట్టేశాడు. తప్పును ఒప్పుకొన్ని పంత్.. ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రచర్డ్సన్ విధించిన ఆంక్షలను ఆమోదించాడు

# మాజీ స్పిన్నర్ దిలీప్ దోషి కన్నుమూత



ముంబై: టీమిండియా మాజీ క్రికెటర్, ఆఫ్ స్పిన్నర్ దిలీప్ దోషి కన్నుమూశారు. ఆయన వయసు 77 ఏళ్లు. లండన్‌లో ఆయన గుండె సంబంధిత వ్యాధితో మరణించారు. కొన్ని దశాబ్ధాల నుంచి ఆయన లండన్‌లోనే నివాసం ఉంటున్నారు. టీమిండియా తరఫున 33 టెస్టులు ఆడిన దిలీప్.. 114 వికెట్లు తీసుకున్నాడు. అయిదేసి వికెట్లు అతను ఆరు సార్లు తీసుకున్నాడు. 15 వన్డేల్లో అతను 22 వికెట్లు తీసుకున్నాడు. సౌరాష్ట్ర, బెంగాల్, వార్‌విక్‌షైర్, నాటింగ్‌హామ్‌షైర్‌కు అతను ఫస్ట్ క్లాస్ క్రికెట్ ఆడాడు. 1970 దశకంలో ఉన్న మేటి స్పిన్నర్ల దారిలో దిలీప్ దోషి ముందుకు సాగాడు. అతను 32 ఏళ్ల వయసులో టెస్టు అరంగేట్రం చేశాడు. నాటింగ్‌హామ్‌షైర్‌లో లెజండరీ గ్యారీఫీల్డ్ సోబర్స్‌తో కలిసి ఆడేవాడు. 1980 దశకంలో అతను స్వల్ప సమయంలోనే క్రికెట్ నుంచి తప్పుకున్నాడు. ఆ దశలో ఇండియన్ క్రికెట్ నడుస్తున్న తీరును ఆయన ఇష్టపడలేదు. స్పిన్ పంచ్ పేరుతో ఆటోబయోగ్రఫీ బుక్ రాశాడతను. దాంట్లో క్రికెట్ అనుభవాల గురించి చెప్పాడు.

### నువ్వు క్లీన్ బౌల్డ్ అయ్యావు రా సామీ.. రివ్యూ తీసుకుంటావ్!


అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్(ఎమ్ఎల్‌సీ)లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ మైఖేల్ బ్రేస్ వెల్.. క్లీన్ బౌల్డ్ అయిన తర్వాత రివ్యూ తీసుకునే ప్రయత్నం చేశాడు. క్లీన్ బౌల్డ్ అయ్యావని ప్రత్యర్థి ఆటగాడు చెప్పడంతో వెనక్కి చూసుకొని నవ్వుకున్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ టోర్నీలో ముంబై ఇండియన్స్ న్యూయార్క్ జట్టుకు ఆడుతున్న మైఖేల్ బ్రేస్‌వెల్.. సాన్‌ఫ్రాన్సిస్కోతో జరిగిన మ్యాచ్‌లో గోల్డెన్ డకౌట్ అయ్యాడు. రొమారియా షెపర్డ్ వేసిన 17వ ఓవర్ రెండో బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అయితే తాను ఎల్బీడబ్ల్యూ అనుకొని రివ్యూ కోసం సిగ్నల్ ఇచ్చాడు. కానీ ప్రత్యర్థి ఆటగాడు.. క్లీన్ బౌల్డ్ అయ్యావని చెప్పడంతో వెనక్కి చూసుకొని నవ్వుకున్నాడు. బ్రెస్ వెల్ బ్రెయిన్ ఫేడ్ మూమెంట్‌పై నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. 'నువ్వు క్లీన్ బౌల్డ్ అయ్యావు రా సామీ.. రివ్యూ తీసుకుంటావ్'అని ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ న్యూ యార్క్ టీమ్..47 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సాన్‌ఫ్రాన్సిస్కో యూనికార్న్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 246 పరుగులు చేసింది. కెప్టెన్ మాథ్యూ షార్ట్(91), జేక్ ఫ్రెజర్ మెక్‌గర్క్(64) రాణించారు. అనంతరం ముంబై ఇండియన్స్ న్యూయార్క్ 20 ఓవర్లలో 199 పరుగులే చేసి ఓటమిపాలైంది.

# ఎక్కువగా ఆవలింతలు వస్తున్నాయా? ఇవి ఎలాంటి ఆరోగ్య సమస్యలకు సంకేతమో తెలుసా?



ఆవలింతలు మనందరికీ అనుభవమే.మన శరీరంలోని సహజ ప్రక్రియలలో ఒకటి. ఇవి సాధారణంగా నిద్ర వస్తున్నప్పుడు, బోర్ కొట్టినప్పుడు, అలసట వంటివాటికి సంకేతంగా వస్తుంటాయి. ఎదుటివారు ఆవలిస్తుంటే మనకు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది ఒక సహజమైన శారీరక చర్య. కానీ, ఒక్కోసారి ఎక్కువగా ఆవలింతలు రావడం వెనుక కొన్ని కారణాలు ఉంటాయి. అవేంటో తెలుసుకుందాం. ఆవలింతలు ఎందుకు వస్తాయి? ఆవలింత అనేది ఒక సహజమైన శ్వాసకోశ చర్య. ఇది సాధారణంగా నోరు తెరిచి, లోతుగా గాలి పీల్చుకుని, నెమ్మదిగా వదలడం. ఆవలింతలు రావడానికి అనేక కారణాలు ఉన్నాయి. అయితే, తరచుగా అధికంగా ఆవలింతలు వస్తుండటం ఆరోగ్య సమస్యల గురించి సంకేతమివ్వవచ్చు. నిద్ర – అలసట: నిద్రలేమి, అలసట లేదా మగతగా ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. శరీరం విశ్రాంతి తీసుకోవాలని సంకేతం చేస్తుంది. శరీరానికి తగినంత విశ్రాంతి లేనప్పుడు, మెదడు, శరీరం నెమ్మదిస్తాయి, దీనివల్ల ఆవలింతలు వస్తాయి. బోరు కొట్టడం : బోర్ కొట్టినప్పుడు లేదా నిస్తేజంగా ఉన్నప్పుడు కూడా ఆవలింతలు వస్తాయి. ఇది మెదడును ఉత్తేజపరచడానికి ఒక మార్గం. ఆవలింతలు మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ ను సరఫరా చేయడానికి సహాయపడతాయి, ఇది మనల్ని మరింత అప్రమత్తంగా ఉంచుతుంది. శరీర ఉష్ణోగ్రత నియంత్రణ: కొత్త పరిశోధనల ప్రకారం, ఆవలింతలు మెదడును చల్లబరచడానికి సహాయపడతాయి. శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఆవలింతల ద్వారా చల్లని గాలి పీల్చడం వల్ల మెదడు ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. వ్యాయామం చేసినప్పుడు లేదా వేడి వాతావరణంలో ఉన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా రావడానికి ఇది ఒక కారణం. రైలు బోగీలో ఒంటరిగా యువతి, కన్నేసిన కామాంధుడు । ఇతరులు ఆవలింతలు వేయడం చూసినప్పుడు మనకు కూడా ఆవలింతలు రావడం సహజం. ఇది సానుభూతి, సామాజిక బంధంతో ముడిపడి ఉంటుంది. ఇతరుల భావోద్వేగాలను గుర్తించడంలో, ప్రతిస్పందించడంలో మనకున్న సహజ సామర్థ్యం వల్ల ఇది జరుగుతుంది. వైద్య పరిస్థితులు: కొన్నిసార్లు, ఎక్కువగా ఆవలింతలు రావడం కొన్ని వైద్య పరిస్థితులకు సంకేతం కావచ్చు, ముఖ్యంగా ఇతర లక్షణాలు కూడా ఉంటే. కొన్ని వైద్య పరిస్థితులు ఆవలింతలను పెంచుతాయి: గుండె సమస్యలు: గుండె చుట్టూ రక్తస్రావం లేదా గుండెపోటు వంటి గుండె సమస్యలు ఉన్నప్పుడు, మెదడుకు రక్త ప్రవాహం తగ్గుతుంది. దీనివల్ల ఆవలింతలు వస్తాయి. ఒక్కొసారి మూర్ఛ వచ్చే ముందు లేదా మూర్ఛ సమయంలో కొందరికి ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. మెదడు కణితులు: మెదడులో కణితులు లేదా స్ట్రోక్ కారణంగా మెదడు దెబ్బతిన్నప్పుడు ఆవలింతలు ఎక్కువగా వస్తాయి. నాడీ సంబంధిత వ్యాధిలో, మెదడు, వెన్నుపాములోని నరాల కవచం దెబ్బతింటుంది. ఇది ఆవలింతలను పెంచుతుంది. వాగస్ నాడి అనేది మెదడు నుండి శరీరంలోని అనేక భాగాలకు వెళ్లే ఒక పెద్ద నాడి. ఈ నాడి ఉద్దీపన చెందినప్పుడు ఆవలింతలు వస్తాయి. ఇది వికారం, వాంతులు మరియు గొంతు నొప్పి వంటి సమస్యలతో కూడా సంబంధం కలిగి ఉంటుంది. మందులు: కొన్ని యాంటిడిప్రెసెంట్స్, యాంటిహిస్టామైన్స్ మరియు నొప్పి నివారణ మందులు వంటి కొన్ని మందులు దుష్ప్రభావాలుగా ఆవలింతలను పెంచుతాయి. ఎప్పుడు ఆందోళన చెందాలి? సాధారణంగా ఆవలింతలు ప్రమాదకరమైనవి కావు. కానీ, మీరు తరచుగా, ఎక్కువగా ఆవలింతలు వేస్తుంటే వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం . విపరీతమైన అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి, గుండె దడ, తల తిరగడం, బలహీనత, శరీర భాగాలలో తిమ్మిర్లు ఈ లక్షణాలు కన్పిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.

# మూడు రోజులు స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉంటే ఏం జరుగుతుందో తెలుసా..?



స్మార్ట్‌ఫోన్‌లు ఆధునిక జీవితంలో ఒక ముఖ్యమైన భాగమయ్యాయి. వాటి వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి, అయితే కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి.స్మార్ట్‌ఫోన్‌లు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను కనెక్ట్ చేయడానికి సహాయపడతాయి.ఫోన్ కాల్స్, టెక్స్ట్ మెసేజ్‌లు, ఈమెయిల్‌లు, సోషల్ మీడియా ద్వారా సులభంగా ఇతరులతో సంభాషించవచ్చు. అయితే స్మార్ట్‌ఫోన్‌లకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల వ్యసనంగా మారవచ్చు. వరుసగా మూడు రోజుల పాటు దూరంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వైద్యులు చెబుతున్నారు. మానసిక ప్రశాంతత నిరంతర నోటిఫికేషన్‌లు, సోషల్ మీడియా అప్‌డేట్‌ల నుండి విముక్తి లభిస్తుంది.ఒత్తిడి, ఆందోళన స్థాయిలు తగ్గుతాయి.మనస్సు ప్రశాంతంగా, ఏకాగ్రత పెరుగుతుంది. మెరుగైన నిద్ర స్క్రీన్ నుండి వెలువడే నీలి కాంతి నిద్ర నాణ్యతను తగ్గిస్తుంది.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల నిద్ర హార్మోన్ల ఉత్పత్తి మెరుగుపడుతుంది.గాఢమైన, ప్రశాంతమైన నిద్ర లభిస్తుంది. కంటి ఆరోగ్యం దీర్ఘకాలం స్క్రీన్ చూడటం వల్ల కళ్ళు పొడిబారడం, దృష్టి మందగించడం వంటి సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల కళ్ళకు విశ్రాంతి లభిస్తుంది. కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శారీరక ఆరోగ్యం తక్కువ కదలిక, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలు వస్తాయి.ఫోన్‌కు దూరంగా ఉండటం వల్ల శారీరక శ్రమ పెరుగుతుంది.శరీరం చురుకుగా ఉంటుంది. !" సామాజిక సంబంధాలు ఫోన్ లేకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఎక్కువ సమయం గడపవచ్చు.వ్యక్తిగత సంబంధాలు బలపడతాయి.సంతోషంగా ఉంటారు. ఉత్పాదకత పెరుగుదల ఏకాగ్రత మెరుగుపడటం వలన పనిలో ఉత్పాదకత పెరుగుతుంది.సృజనాత్మకత పెరుగుతుంది.మానసిక ఆరోగ్యంమానసిక స్థితి మెరుగుపడుతుంది.నిరాశ, కుంగుబాటు వంటివి తగ్గుతాయి.

# ఇలా చేస్తే చాలు ..గర్భం వద్దన్నా వచ్చేస్తోంది..!

ఈ రోజుల్లో పది మంది పెళ్లయిన జంటల్లో ఇద్దరు, ముగ్గురిలో సంతానం గురించి బాధపడుతున్న వారే దర్శనం ఇస్తున్నారు. సంతానం కోసం డాక్టర్ల చుట్టూ తిరుగుతూ.. డబ్బుతో పాటు, తమ విలువైన సమయాన్ని కూడా వృథా చేసుకుంటున్నారు. చిన్న చిన్న చిట్కాలతో ఈ సంతనోత్పత్తి సమస్యకు చెక్ పెట్టవచ్చు. మనం తినే ఆహార అలవాట్లను మార్చుకుంటే ఈజీగానే గర్భం దాల్చే అవకాశాలు లేకపోలేదు. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారం మీ సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలకు మీ ఆహారంలో ప్రాధాన్యత ఇవ్వడం వల్ల మీకు గర్భం దాల్చడానికి మరింత అవకాశం ఉంటుంది. సంతనోత్పత్తిని పెంచే ఆహారాలలో ఇవి ఉన్నాయి: ఆకుకూరలు: ఆకుకూరలు విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి అండోత్సర్గం మరియు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆకుకూరలలో పాలకూర, బ్రకోలి, కాలే, మెంతులు మీ సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తాయి. పుచ్చకాయలు మీ మూడ్‌ను పెంపోందిస్తాయి. పండ్లు: పండ్లు ఫోలిక్ యాసిడ్, విటమిన్ అ మరియు యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలాలు, ఇవి గర్భస్రావం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పండ్లలో నారింజ, యాపిల్, బెర్రీలు మరియు దానిమ్మపండు ఉన్నాయి. తృణధాన్యాలు: తృణధాన్యాలు ఫైబర్, మినరల్స్ మరియు విటమిన్లకు మంచి మూలాలు, ఇవి హార్మోన్లను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. తృణధాన్యాలలో బ్రౌన్ రైస్, క్వినోవా, బార్లీ మరియు గోధుమ ఉన్నాయి. ప్రోటీన్: ప్రోటీన్ అండాలు, మాంసం, చేపలు, పప్పులు మరియు గుడ్లు వంటి ఆహారాల నుండి లభిస్తుంది. ప్రోటీన్ స్పెర్మ్ ఉత్పత్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు: ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు చేపలు, బీన్స్, గింజలు మరియు నట్స్ వంటి ఆహారాల నుండి లభిస్తాయి. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మీరు గర్భం పొందడానికి ప్రయత్నిస్తున్నట్లయితే, మీ ఆహారంలో ఈ ఆహారాలను చేర్చడం ద్వారా మీ సంతానోత్పత్తిని మెరుగుపరచడానికి మీరు చర్య తీసుకోవచ్చు. అదనంగా, ఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండటం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు మద్యం మరియు పొగతాగడం వంటి అలవాట్లను నివారించడం ద్వారా మీరు మీ సంతానోత్పత్తిని మెరుగుపరచవచ్చు.



# ప్రపంచంలో అత్యంత ఖరీదైన పండు ఏదో తెలుసా..?



పండ్లు మన ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి. అవి విటమిన్లు, ఖనిజాలు, మరియు ఫైబర్ వంటి అవసరమైన పోషకాలను అందిస్తాయి, ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. మార్కెట్‌లో చాలా రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయనే విషయం తెలిసిందే. అయితే ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన పండుగా యుబారి కింగ్ మెలోన్ నిలిచింది. ఈ పండు జపాన్‌లో మాత్రమే దొరుకుతోంది. యుబారి కింగ్ పుచ్చకాయ జపాన్ లోని హ్వాక్కైడో ద్వీపంలోని యుబారిలో పండించే ఒక రకమైన పుచ్చకాయ. ఇది దాని తీపి రుచి, పరిపూర్ణ ఆకారం మరియు అధిక ధరకు ప్రసిద్ధి చెందింది. యుబారి కింగ్ మెలోన్ ప్రత్యేకతలు యుబారి కింగ్ పుచ్చకాయలు గుండ్రంగా మరియు నునుపైన చర్మంతో ఉంటాయి.లోపల గుజ్జు నారింజ రంగులో మరియు చాలా తీపిగా ఉంటుంది.దీని వాసన కూడా చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది.ఈ పండును చుగెన్ (జపాన్ లో బహుమతులు ఇచ్చే సంప్రదాయం) సందర్భంగా బహుమతిగా ఇస్తారు.ఈ పుచ్చకాయ యొక్క ప్రత్యేకత ఏమిటంటే దీనిని చాలా జాగ్రత్తగా పెంచుతారు. ప్రతిరోజు ఈ పండును శుభ్రం చేస్తారు.ఈ పుచ్చకాయలు 1.5 నుండి 2 కిలోల బరువు వరకు ఉంటాయి. పుచ్చకాయను కంటాలౌప్ మరియు బర్పీస్ స్పైసీ కంటాలౌప్ అనే రెండు రకాల పుచ్చకాయల మిశ్రమం ద్వారా తయారు చేస్తారు.ఈ యుబారి పుచ్చకాయలు జూన్ నుండి ఆగష్టు మొదటి వారం వరకు మాత్రమే దొరుకుతాయి.2018 సంవత్సరంలో రెండు యుబారి కింగ్ పుచ్చకాయలు 3.2 మిలియన్ జపనీస్ యెన్లకు అమ్ముడయ్యాయి.2019లో ఒక జత యుబారి కింగ్ మెలోన్ 46,500 డాలర్లకు (సుమారు 35 లక్షల రూపాయలు) అమ్ముడయ్యింది. ఇవే కాకుండా ప్రపంచంలో ఖరీదైన పండ్ల జాబితాలో మియాజాకి మామిడి, రూబీ రోమన్ ద్రాక్ష, డెన్సుకే పుచ్చకాయ వంటివి ఉన్నాయి.





# సినిమా



## కుబేరా సినిమాపై శేఖర్ కమ్ముల స్పందన ఇలా

దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందించిన 'కుబేరా' చిత్రం శుక్రవారం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. ధనుష్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. నాగార్జున, జిమ్ సర్భ్ ప్రత్యేక పాత్రల్లో నటించారు. ఈ సినిమా చూసిన అభిమానులు చాలా రోజుల తర్వాత తెలుగులో ఒక మంచి సినిమా వచ్చింది అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే ఈ సినిమాకు వచ్చిన రెస్పాన్స్ సందర్భంగా చిత్రయూనిట్ నేడు సక్సెస్‌మీట్‌ను ఏర్పాటు చేసింది. మీట్‌లో నాగార్జునతో పాటు దర్శకుడు శేఖర్ కమ్ముల పాల్గొని కుబేరని హిట్ చేసినందుకు ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలిపారు. అయితే ఈ సినిమా రన్‌టైం (181 నిమిషాలు) ఎక్కువగా ఉందని సోషల్ మీడియాలో కామెంట్లు వినిపిస్తున్న విషయం తెలిసిందే. సినిమా రన్‌టైం కాస్త తగ్గించి ఉంటే బాగుండేదని టాక్ వినిపిస్తుంది. అయితే ఈ విషయంపై తాజాగా స్పందించారు శేఖర్ కమ్ముల. కుబేర రన్‌టైం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సినిమా కథ అనుకున్నప్పటి నుంచి రియాలిటీకి దగ్గరగా తీయాలి అనుకున్నాం. అందుకే అల తెరకెక్కించాం. ఈ సినిమా రన్‌టైం విషయంలో కామెంట్స్ వినిపిస్తున్న మాటా నిజమే కానీ. ఎంతవరకు కత్తిరించాలో.. ఎంత చూపించాలి అనేది దర్శకుడికి అతడి టీమ్‌కి తెలియనిది కాదు. అందుకే సినిమాను కత్తిరించకుండా ఉంచాం. అప్పుడే సినిమాకి న్యాయం చేసినట్లు ఉంటుంది. ప్రేక్షకులకు సినిమా నచ్చితే రన్‌టైం గురించి ఆలోచించరంటూ శేఖర్ చెప్పుకోచ్చాడు.

## పెళ్లి తర్వాత మెగా కోడలి మొదటి సినిమా




మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేక్‌నిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య- వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.





## నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్



కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్ట్రబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్లు బ్రేకప్ చెప్పుకున్నారు.మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ నేను అలా కాదు నా నాబాడీ నా ఇష్టమన్నారు శృతిహాసన్.

## వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ



ప్రియాంక మోహన్.. స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ నటినే అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి.



## నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం.. : నాగబాబు

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారికఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ట్రోలింగ్ గురవుతుంది అనుకున్నారో.. లేక విజయం అందుకోదేమో అనుకున్నారో తెలియదు కానీ, మెగా ఫ్యామిలీ నిహారికకు పెళ్లి చేసేసింది. చిరంజీవి ఫ్రెండ్ కొడుకు అయిన జొన్నలగడ్డ చైతన్యతో నిహారిక వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. నిహారిక – చైతన్య కలకాలం కలిసి ఉంటారు అనుకున్న మెగా ఫ్యాన్స్ కు నిరాశ ఎదురయ్యింది. ఆ జంట విభేదాల వలన విడాకులు తీసుకొని విడిపోయారు. దీంతో నిహారిక మరోసారి ట్రోలింగ్ కు గురైంది. కావాలనే నిహారిక అత్తవారింటిని వదిలేసి వచ్చిందని, పబ్ వివాదం ఆ జంటను వేరు చేసిందని రకరకాలుగా వార్తలు పుట్టుకొచ్చాయి. ఇలాంటివేమీ పట్టించుకోని నిహారిక ప్రస్తుతం నిర్మాతగా మారి మొదటి సినిమాతోనే గద్దర్ అవార్డును సొంతం చేసుకుంది. తాజాగా నాగబాబు తన కూతురు నిహారిక పెళ్లి గురించి మాట్లాడుతూ ..' నిహారిక పెళ్లి విషయంలో మేము పొరపాటు చేసాం. మేము వారిని ప్రోపర్ గా జడ్జ్ చేయలేకపోయాము. వారికి సింక్ అవ్వలేదు. మ్యూచువల్ గా ఇద్దరు విడిపోయారు. ప్రస్తుతం తను ప్రొడక్షన్ హౌస్ స్థాపించి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. ఏదో ఒకరోజు తను వేరొక అబ్బాయిని కలుస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. అంతే. ఈసారి మాత్రమే కాదు నేనెప్పుడూ కూడా పిల్లల విషయాల్లో ఇన్వాల్వ్ అవ్వాలనుకోలేదు.నిహారిక పెళ్లి.. అబ్బాయిని చూపించింది మేమే తప్పు.. ఆమె మద్దతుతో మేము చేయలేదు. మేము చెప్పాము.. ఓకే అన్నట్లు అంతే. ఇష్టంతోనే పెళ్లి చేసుకుంది కానీ, అది తన స్వంత ఇష్టం కాదు. ఇప్పుడు ఒక అబ్బాయి అమ్మాయి కలిసి పెళ్లి చేసుకున్నారు.. వారు జీవితాంతం కలిసి ఉండాలా వద్దా అనేది వాళ్ల జడ్జిమెంట్. వాళ్లు వద్దనుకున్నారు.. విడిపోయారు. నేనెప్పుడూ వారి మధ్య సిమెంట్ వెయ్యడం కానీ, నిప్పు అంటించడం కానీ చేయలేదు. చేయను కూడా. నిహారికకు అడిగాను. ఆమె విడిపోతాను అంది. ఓకే అని చెప్పాను. మర్యాదపూర్వకంగానే విడిపోయారు. ఇప్పుడు తను తన జీవితాన్ని సంతోషంగా గడుపుతుంది' అని చెప్పుకొచ్చాడు.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**